





# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

బుధవారం 17 డిసెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంచిక : 313 | పేజీలు : 8




## భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు

- రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు చేరుకోవాలి
- భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్యం రెండు రెట్లు పెరగాలి
- భారత్‌లో ఆర్థిక వృద్ధికి అద్భుతమైన అవకాశాలున్నాయి
- పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకురావాలి
- త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం తథ్యం
- బిజినెస్ ఫోరమ్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

వివరాలు 3లో..


## ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించండి

- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- విద్యాభివృద్ధి రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వండి
- విద్యారంగం సమగ్రాభివృద్ధికి రూ. 30 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడి
- విద్యపై చేస్తున్న వ్యయాన్ని అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని వినతి
- రేవంత్ విద్యారంగంపై పెడుతున్న శ్రద్ధకు కేంద్ర మంత్రి ప్రశంసలు
- రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రిని కోరిన సీఎం
- నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుపై నివేదన సోనియాతోనూ భేటీ..
- రైజింగ్ విజన్ డాక్యుమెంట్ అందజేత



**న్యూఢిల్లీ**

తెలంగాణ విద్యారంగ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యారంగం సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీసీ)ను ఏర్పాటు చేయనున్నామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు. నిర్మలా సీతారామన్‌తో పార్లమెంట్ ఆవరణలోని ఆమె చాంబర్‌లో రేవంత్‌రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రాధాన్యతను రేవంత్ వివరించారు. '5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 2,560 మంది విద్యార్థులు ఉంటారు. మొత్తం 105 పాఠశాలల్లో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యాహబ్‌లుగా ఉండటంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. అత్యాధునిక వసతులు, ల్యాబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుంది. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నాం'అని రేవంత్ కేంద్రమంత్రికి వివరించారు. - మిగతా 2లో



## తెలంగాణ నీటి హక్కులను కాపాడండి

### 'పోలవరం-నల్లమలసాగర్'ను అడ్డుకోండి

- నిబంధనలకు విరుద్ధంగా విస్తరణ
- డీపీఆర్ తయారీపై తక్షణం స్టే ఇవ్వండి
- గోదావరి ట్రిబ్యునల్, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014ను ఉల్లంఘిస్తూ ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమలసాగర్ పనులు చేపట్టాలని నిర్ణయించిందని రిట్ పిటిషన్
- సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కారు

**హైదరాబాద్/న్యూఢిల్లీ**

నదీ జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పోలవరం ప్రాజెక్టును విస్తరిస్తోందని ఆరోపించింది. ఇందులో భాగంగా చేపట్టిన 'పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు'ను తక్షణమే అడ్డుకోవాలని కోరింది. ఈ మేరకు 251 పేజీలతో సాగునీటి శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తరఫున న్యాయవాది సుమంత్ నూకల పేరిట మంగళవారం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. రాజ్యాంగంలోని 32వ అధికరణం ప్రకారం తెలంగాణకు నీటి హక్కుల్లో రక్షణ కల్పించాలని కోరింది. ఈ కేసులో కేంద్ర జలశక్తి, ఆర్థిక, అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శులతో పాటు గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జలవనరుల - మిగతా 2లో



## 'రోజ్‌గార్' బిల్లుపై గరం గరం

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టం
- లోక్‌సభలో 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్ష సభ్యులు
- లోక్‌సభ లోపల, బయట ఆందోళనలు
- బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపించాలని డిమాండ్

5


## వాళ్లు మెంటలోళ్లు!



- ప్రధానితో ఎంపీల మీటింగ్ వివరాలు లీక్ చేసిన వారిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- వాళ్లెవరో చెబితే చర్యలు తీసుకుంటాం
- మీడియాతో చిట్‌చాట్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ**

ప్రధాని మోదీతో చర్చించిన విషయాలు లీక్ కావడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తీ వ్రంగా మండిపడ్డారు. ఆ అంశాలు బయటకు చెప్పిన వాళ్లు మెంటలోళ్లు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలో తన నివాసంలో విలేకరులతో సమావేశం అనంతరం కిషన్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల పార్లమెంట్‌లో ప్రధాని తెలంగాణ బీజేపీ ఎంపీలతో జరిగిన సమావేశం, అక్కడ చర్చించిన అంశాలు బయటకు రావడం చర్చకు వచ్చింది. దీనిపై కిషన్‌రెడ్డి స్పందిస్తూ.. 'అక్కడ జరిగింది వేరు.. మీడియాలో వచ్చింది వేరు. పార్టీని, సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై ప్రధాని పలు - మిగతా 2లో



## ప్రాణాలు తీసిన పొగమంచు

- 13 మంది దుర్మరణం
- 43 మందికి గాయాలు
- రహదారిపై ఒకదాని వెంట మరొకటి ఢీకొన్న పలు వాహనాలు
- మంటలు చెలరేగి దగ్ధమైన పలు వాహనాలు
- కాలిపోయిన వాహనాల శిథిలాల కుప్పగా మారిన యమునా ఎక్స్‌ప్రెస్‌వే రహదారి
- ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లాలో దారుణ రోడ్డు ప్రమాదం

5

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషీట్ స్వీకరించలేం



- ఢిల్లీ కోర్టు స్పష్టీకరణ
- సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఊరట
- చార్జిషీట్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వు జారీ
- ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు

# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హెూబిల్ రెడ్డి డిసెంబర్ 16** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను నేడు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి స్థానిక రాజారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన బీజేపీ విస ృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం సన్మానం చేయటం జరిగింది. కార్యక్రమంలో మొదట ఓటమి కి గల కారణాలను, తెలుసుకున్నారు. అనంతరం రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం లేకుండా ప్రజా సేవ చేసే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చిన వారిని గెలిపించుకోవాలని ప్రయత్నంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులలో గెలుపొందిన వారికి శుభాకాంక్షలు అని, ఓడిన వారు కూడా అధైర్య పడొద్దు అని అన్నారు. డబ్బు, మద్యం లేకుండా గెలిస్తే తన 5 ఏళ్ల పదవి కాలంలో ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందని, అందుకే బీజేపీ బలపరిచిన అభ్యర్థుల మద్యం, డబ్బు లేకుండా సర్పంచ్ ఎన్నికల్లో పోటో చేసే ప్రయత్నం చేశారని అన్నారు. ఇదే స్పూర్తితో రాబోయే ఎన్నికల్లో కూడా పోటీ చేసి ప్రజల వద్దకు వెళతామని అన్నారు. అవినీతి రహిత కామారెడ్డి కోసం చేసే ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు తప్పవని అన్నారు. ఏది ఏమైనా. ప్రజా






తీర్పును శిరసావహిస్తామని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లో గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువా తో సన్మానం చేశారు. లిసర్పంచ్ ఎన్నికల అనంతరం నిన్న జరిగిన కామారెడ్డి బీజేపీ విస ృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి లి

# మాల్ గ్రామపంచాయతీ సిబ్బందికి రూ 100.000/-ల నిధులతో చీరలు షట్టర్స్ పాయింట్స్ ఇవ్వడం జరిగింది

ఎన్నికల ప్రచారంలో చాపకింది
నీరుల దూసుకుపోతున్న బట్టు శ్రీనివాస్

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం డిసెంబర్ 16 2025** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం మండలంలోని మాల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బట్టు శ్రీనివాస్ గెలుపు ఖాయమని జనం అంటున్నారు. ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు మాను గ్రామంలో చేయడం జరుగుతుంది అందుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు బాలు గుర్తుపై ఓటు వేసి ప్రతి ఒక్కరు కూడా బట్టు శ్రీనివాస్ కు మద్దతు తెలుపుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో బట్టు శ్రీనివాసులు గెలిపిస్తామని చెప్తున్నారు. చాప కింది నీరుల దూసుకుపోతున్న బట్టు శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో నా కష్టార్జితం తో ప్రజలకు సేవ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను పేద బిడ్డల పెండ్లిలు చిన్నచిన్న దావతులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాను స్కూలు పిల్లలకు బుక్స్ పెయింట్స్ బాగా ఇప్పిస్తున్నాను అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలి అదే రకంగా అమ్మానాన్న మంచిగా చూసుకోవాలని చెప్పుకొచ్చారు. నేను పేద వాడిని పేద ప్రజల కోసమే నేనున్నాను ఆపదలో అండగా ఉంటానని విద్యార్థులకు యువకులకు అనేక రూపాల్లో సహాయం చేయడం జరుగుతుంది. హైదరాబాదులో బంగ్లాలు లేవు గెస్ట్ హౌస్ లేవు 60 70 ఎకరాల భూమి లేదు మా తాతగారు మరియు మా తండ్రిగారు పెద్దగా రాజకీయాలు తెలియదు మాల్ గ్రామపంచాయతీ ప్రజలకు నిజాయితీగా నిక్కచ్చిగా. సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగు పెట్టాను గతంలో వార్డు సభ్యునిగా పనిచేశాను .ఆ అనుభవంతో ఈసారి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. అని చెప్పారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతి కార్యక్రమాలు ముందు నుండి చేయడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అది మాలు గ్రామ ప్రజలందరికీ తెలుసు .ఎలక్షన్లో సర్పంచిగా గెలిపిస్తే ఇంకా చాలా మాల్ గ్రామం అభివ ృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. నా వ్యక్తిగత సహాయ సహకారాలు ఎల్లప్పుడు ప్రజలకు అందిస్తానని కొనియాడారు గ్రామపంచాయతీ ప్రజలు నాపకె పెడుతున్నారు డబ్బులు ఇచ్చినా మద్యం సీసాలు పంచినా తీసుకొని ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తారని మనవి



## నూతనంగా ఎన్నికైన సర్పంచు కు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు



**జగిత్యాల, డిసెంబర్ 16, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావు పెట్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బర్కం క ృష?మూర్తి జయ ని గ్రామ ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన బర్కం క ృష?మూర్తి జయ ఈ సందర్భంగా మాట్లాడుతుమీరు నా పై వుంచిన నమ్మకాన్ని కపడుకుంటాను అలాగే గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తాను అని తెలిపారు మీకు సేవ చేయడానికి 24 గంటలు మీకు పనిచేస్తాను అని తెలిపారు

## ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన ఉద్యాన వన అధికారులు




**రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపల్లి, గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా మేనేజర్ విజయ్ భరత్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా లోహియ మేనేజర్ మాట్లాడుతూ ప్రస్తుతం 30-36 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో ప్రతి 3 నెలకు ఒకసారి సిపారసు చేసిన ఎరవులు యూరియా: 650 గ్రామ్, 937 గ్రామ్, ఎం ఓ పి:500గ్రామ్, మాకునో 4 :250 గ్రామ్, బోరాన్ 100గ గ్రామ్ ప్రతి 6 నెలలకు మొక్క మొదలు నుండి 3 ఫీట్ దూరం లో వేసుకోవాలి. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో సంబంధిత హెచ్ఈఓ కు లేదా లోహియ ఫీల్డ్ స్టాఫ్, ఏఈవో కి దరఖాస్తు చేసుకోగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారి బి. రాజేష్, లోహియ మేనేజర్ విజయ్ భారత్, ఫీల్డ్ ఆఫీసర్ ఎల్. రాజేష్, రైతులు తీగల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# మూడవ విడత సర్పంచ్ ఎన్నికలకు 853 మంది పోలీసులతో భారీ బందోబస్తు

జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్
౧పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు
163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ అమలు)
౧విజయోత్సవ ర్యాలీలలు, ఊరేగింపులకు అనుమతి లేదు

**జగిత్యాల, డిసెంబర్ 16 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూడవ విడతకి సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి, ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 45 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ తో మొత్తం 853 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అదికారులకు ,సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు,



మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెలీాలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

# నా వల్ల కాంగ్రెస్ కు కానీ జీవన్ రెడ్డికు చెడ్డ పేరు వస్తే అర్ధగంటలో రాజీనామా చేస్తా

జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య
౧జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన
సర్పంచ్‌లకు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో
అభినందన సభ ౧ముఖ్య అతిథిగా
హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్
డీసీసీ అధ్యక్షుడు నందయ్యను నిలదీసిన జీవన్ రెడ్డి వర్గీయులు
౧ఎమ్మెల్యే సంజయ్‌తో నందయ్య సన్నిహితంగా కార్యక్రమాల్లో
పాల్గొనడంపై అసంతృప్తి



**జగిత్యాల టౌన్, డిసెంబర్16, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సమక్షంలోనే డీసీసీ అధ్యక్షుడిని ప్రశ్నించిన జీవన్ రెడ్డి వర్గం దీంతో డీసీసీ అధ్యక్షుడు నందయ్య ఘాటు వ్యాఖ్యలు యువజన కాంగ్రెస్ నాయకులు నాపై నమ్మకం ఉంచాలి ఇంకా నాకు ప్రొబేషన్ పీరియడ్ నడుస్తోంది, నా వల్ల జగిత్యాల కాంగ్రెస్‌కు లేదా జీవన్ రెడ్డికి చెడ్డ పేరు వస్తే అర్ధగంటలో రాజీనామా చేస్తా, అధ్యక్ష పదవి కోసం కక్కుృతి పడటం లేదు రాజీనామా పత్రం జేబులోనే ఉంది, నా పదవి జీవన్ రెడ్డి ఇచ్చిన భిక్ష ఆయనకు నందయ్య అంటే నమ్మిన బంటు అనే పేరు ఉంది, లూజ్ కామెంట్స్ చేయొద్దు ఇష్టం లేకపోతే ఇదే స్టేజ్‌పై రాజీనామా చేసి వెళ్తా, జీవన్ రెడ్డి అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లను, ఈ పదవి ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అని జగిత్యాల డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య అన్నారు

## పులి మరియు ఎలుగుబంటి ఉన్నది జాగ్రత్త



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హెూబిల్ రెడ్డి డిసెంబర్ 16** బీబీపేట మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా చుక్కాపూర్ గ్రామ ఎడ్లకట్టు వాగు లో మరియు కొత్త చెరువు పరిసరాలలో పులి అడుగులు గుర్తించడం జరిగింది కావున ప్రజలు అప్రమతంగా ఉండాలని మరియు పశువులు సురక్షితంగా ఉంచుకోవాలని కోరుచున్నాం. గమనిక: బాయి వద్దకు వెళ్లేవారు సాయంత్రం 5:00 గంటల తరువాత ఎవరు ఉండకూడదు. ఇటు బీబీపేట పోలీస్ పెద్దమల్లారెడ్డి శివారులో పులి సంచారం..పెద్దమల్లారెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుంచి బ్పేట్ వెళ్లే దారిలో ఆకుతోట రామచంద్రం వ్యవసాయ క్షేత్రంలో సోమవారం రాత్రి ఆవును పులి కొరికి చంపినట్లు స్థానికులు గుర్తించారు. చుక్కాపూర్ రాములవారి గుడి కడానే వున్నది అని చెప్పారు శివారు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. పెద్దమల్లారెడ్డి శివారులో పులి సంచారం..పెద్దమల్లారెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుంచి బి పెట్ వెళ్లే దారిలో ఆకుతోట రామచంద్రం వ్యవసాయ క్షేత్రంలో సోమవారం రాత్రి ఆవును పులి కొరికి చంపినట్లు స్థానికులు గుర్తించారు. శివారు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## ధనుర్మాసం సందఠరేగా పుణ్య క్షేత్రలకు వెళ్ళే భక్తులకు అద్దెకు ప్రాతిపదికన జగిత్యాల డిపో ఆర్టిసి బస్సులు




**జగిత్యాల, డిసెంబర్ 16 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ధనుర్మాసం సందఠరేగా వివిధ దేవాలయాలకు దర్శనానికి వెళ్లే భక్తులకు అద్దె ప్రాతిపదికాన ఆర్టిసి బస్సులను ఇస్తున్నామని ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల డి. ఎం కల్పన తెలిపారు.మీడియా తో ఆమె మాట్లాడుతూ ధనుర్మాసం ను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం పరిపాటని ఈ నేపథ్యంలో భక్తులందరు సమిష్టిగా ఆర్టిసి బస్సును అద్దె కు తీసుకొని దర్శనాలను భద్రంగా చేసుకోవచ్చన్నారు.ఆర్టిసి బస్సులను అద్దెకు తీసుకోవాలని భావించే వారికోసం కొత్త బస్టాండ్ లోని ఎంక్వయిరీ నెంబర్ 9493310269 లో సంప్రదించాలని డి. ఎం. కోరారు.

## దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలి

౧జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ పై కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సవాల్.



**జగిత్యాల, డిసెంబర్ 16 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియా సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కి దుమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేసి పోటీ చేస్తే తాను కోరుట్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగిత్యాలలో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం జగిత్యాల ప్రజల ఆత్మగౌరవాన్ని ఎమ్మెల్యే తాకట్టు పెట్టారని ఆరోపించారు. జగిత్యాల నీ ఒక్కరిది కాదు, జిల్లా హెడ్ క్వార్టర్ గా తాను వస్తానని తెలిపారు. యూస్ లెస్ ఫెలో, కామన్ సెన్స్ లేకుండా మాట్లాడకని హితవు పలికారు. అసలు నీవు ఏ పార్టీలో ఉన్నావో తేల్చుకోమ్మన్నారు. గత రెండేళ్లలో అసెంబ్లీలో జగిత్యాల సమస్యలపై ఒక్కసారైనా మాట్లాడావా అని ప్రశ్నించారు. జగిత్యాల గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే సంజయ్ కి లేదన్నారు.

## ఖమ్మం జిల్లాలో పరిశ్రమల విస్తరణకు వేగవంతమైన చర్యలు...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
రఘునాథపాలెం మండలం పరిధిలో టిజిఐఐసి
కి కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్- 16** జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం రఘునాథపాలెం మండలం జింకల తండా, పువ్వాడ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ (టిజిఐఐసి) కు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పరిశ్రమలు నెలకొల్పడానికి స్థలం అనుకూలమైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేటాయించిన భూమి యొక్క విస్తీర్ణం, సరిహద్దులు, రహదారి అనుసంధానం, మౌళిక సదుపాయాల లభ్యతను సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ప్రస్తుతం ఉన్న మొత్తం స్థలంను సేత్వార్, కాస్రా, నక్షా మ్యాప్ లను ఆధారంగా సమగ్రంగా సర్వే చేసి సరిహద్దులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాను పరిశ్రమలకు అనుకూల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నదని, టిజిఐఐసి ద్వారా కేటాయించిన భూములను సమర్థవంతంగా వినియోగించి ఆర్థిక అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మైనింగ్ ఏడీ సాయినాథ్, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం నాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంచనాలు పెంచేసిన కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ '45 ది మూవీ' ట్రైలర్..

**జనవరి 1న గ్రాండ్ రిలీజ్**

కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి స్టార్‌లతో అర్జున్ జన్య తెరకెక్కించిన చిత్రం '45 ది మూవీ'. ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శ్రీమతి ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటి వరకు '45 ది మూవీ' నుంచి వచ్చిన పోస్టర్, గ్లింప్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో భారీ అంచనాల్ని పెంచేశాయి. ఇక తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అంతే కాకుండా కొత్త రిలీజ్ డేట్‌ని కూడా ప్రకటించారు. జనవరి 1న ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నట్టుగా తెలిపారు. ఇక '45 ది మూవీ' ట్రైలర్ చూస్తే మాత్రం కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా కనిపిస్తోంది. కొత్త రకమైన ఆయుధాలు, బాణాలతో దాడి, బుల్లెట్ల వర్షం, కొత్తగా క్రియేట్ చేసిన ద్విచక్ర వాహనం ఇలా అన్నీ డిఫరెంట్‌గానే కనిపిస్తున్నాయి. ఓ వైపు యుద్ద సన్నివేశాలు, డిఫరెంట్ బ్యాక్ డ్రాప్ కనిపిస్తూనే.. ప్రజెంట్ ట్రెండ్‌లోని సీన్లు కూడా చూపించారు. ఇక ఇందులో శివన్న లుక్స్, అప్పియరెన్స్ అదిరిపోయాయి. ఇక ఉపేంద్ర యాక్షన్, డైలాగ్ డెలివరీ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. రాజ్ బి శెట్టి, మొట్టా రాజేంద్రన్ కాంబో అదిరిపోయేలా ఉంది. '45 ది మూవీ' ట్రైలర్‌లోని చివరి షాట్, అందులో శివన్న గెటప్ నెక్స్ట్ లెవెల్ అని చెప్పుకోవచ్చు. ఈ ట్రైలర్‌లోని విజువల్స్, ఆర్ఆర్ మాత్రం అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయి. ఓ విజువల్ వండర్‌గా, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో '45 ది మూవీ' జనవరి 1న తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది. ఈ సినిమాకు డాక్టర్ కె రవి వర్మ, జాలీ బాస్టియన్, డిఫరెంట్ డానీ చేతన్ డిసౌజా వంటి వారు పోరాట సన్నివేశాల్ని కంపోజ్ చేశారు. అనిల్ కుమార్ మాటల్ని అందించగా.. ఈ మూవీకి సత్య హెగ్డే కెమెరామెన్‌గా, కె.ఎం. ప్రకాష్ ఎడిటర్‌గా పని చేశారు. నటీనటులు : శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి తదితరులు సాంకేతిక బృందం నిర్మాణ సంస్థ: సూరజ్ ప్రొడక్షన్ నిర్మాత: శ్రీమతి ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి



కథ, సంగీతం, దర్శకత్వం: అర్జున్ జన్య సినిమాటోగ్రాఫర్ : సత్య హెగ్డే ఎడిటర్ : కె. ఎం ప్రకాష్ స్టంట్స్ : డాక్టర్ కె రవి వర్మ, జాలీ బాస్టియన్, డిఫరెంట్ డానీ చేతన్ డిసౌజా డైలాగ్స్ : అనిల్ కుమార్ పీఆర్వో : సాయి సతీష్

# సింహాస్వభావ సేవామూర్తి ప్రగల్లపాటి కనకరాజు 60వ జన్మదినోత్సవం


**జగిత్యాల, డిసెంబర్16, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** "ప్రాణ రక్షణే పరమధర్మం" యువతకు ఆదర్శంగా నిలిచిన మహా రక్తదాన యజ్ఞం ప్రగల్లపాటి కనకరాజు 60వ జన్మదినోత్సవాన్నిపురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా ఔషధ విద్యార్థులు ఒక అపూర్వమైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సేవాభావం, మానవత్వం, సమాజ పట్ల బదులుతనం ఈ మూడు విలువలను తమ హృదయంలో నిలబెట్టుకున్న యువ ఔషధ విద్యార్థులు 1000 యూనిట్ల రక్తదానంతో నిజమైన "ప్రాణదాతలు"గా నిలిచారు. ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కోరింగా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వికాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్, పైదా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వి.జె ఫార్మసీ కాలేజ్, ఏకేఆర్‌జి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ వంటి ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు ఈ మహోపకారంలో భాగస్వాములయ్యారు. ఈ యువతీయువకులు ఇచ్చిన 1000 యూనిట్ల రక్తదానం అనేకమంది ప్రాణాలను కాపాడగల శక్తి కలిగి ఉంది. ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు జీవనద్రవాన్ని అందిస్తుంది. అంటే ఈ సేవా కార్యక్రమం ద్వారా 3000 మంది వరకు ప్రాణాలు రక్షించబడే అవకాశం ఉంది. గణాంకాలు చెప్పే ఈ గొప్ప నిజాన్ని మించి, ఈ యువత చూపించిన మానవత్వం మన సమాజానికి మరింత వెలుగు తీసుకు వస్తుంది.ప్రగల్లపాటి కనకరాజు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటారు. ఆయన జన్మదినోత్సవానికీ అదే సేవా సంప్రదాయాన్ని విద్యార్థులు అందంగా కొనసాగించడం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది" జన్మదినోత్సవాలు కేవలం వేడుకలు కాదు ప్రాణాలను కాపాడే పుణ్యక్షణాలు కావాలి" ఈ రక్తదాన శిబిరం యువతలో సేవాభావం కలగజేసేందుకు, సమాజానికి తామూ ఏదో చేయాలనే స్ఫూర్తి నింపేందుకు సూర్తిదాయకంగా నిలుస్తోంది. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి హాని లేదు, పైగా అది మనిషిని మరింత ఆరోగ్యవంతుణి? చేస్తుంది. ఈ సందేశాన్ని విద్యార్థులు తమ సాహసోపేత చర్యతో సాధికారీకరించారు. మన సమాజంలో ఇంకా అనేక మంది రక్తలేమితో ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి సమయంలో ఫార్మసీ విద్యార్థుల ఈ పుణ్యకార్యం ప్రజలందరికీ ఒక పిలుపు:"రక్తదానం మనం ఇవ్వగలిగే గొప్ప వరం!" ఇలాంటి సేవా కార్యక్రమాలను యువత ముందుండి నిర్వహిస్తే భవిష్యత్ భారతదేశం మరింత మానవతామయంగా మారుతుంది. తమ సేవా మనోభావంతో వేలాది మందిలో జీవనాన్ని వెలిగించిన ఈ విద్యార్థులందరికీ హృదయపూర్వక



అభినందనలు. యువతకు మరొక సందేశం: "మీ రక్తం మరొకరి శరీరంలో ప్రవహిస్తే అది మీ జీవితం మరొకరికి వరమై చేరినట్టే!" ఈ సూర్తిదాయక సేవా కార్యక్రమం సామాజిక బాధ్యత, విద్యకు అసలు అర్థం, యువత శక్తి ఈ మూడు ఒకచోట కలిసిన మానవతా మహోత్సవం.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కారం చేయాలని మనవి

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 16** కామారెడ్డి జిల్లాలో మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో పరిష్కారం లో వోల్టేజ్ సమస్య పరిష్కారం చేయాలని మనవి ఇందుమూలంగా మాచరెడ్డి మండల కేంద్రంలో నాలుగో వార్డ్ లో విద్యుత్తులో వోల్టేజ్ సమస్యను నూతనంగా ఎన్నికైన సర్పంచు సంతోష్ రెడ్డి ఉపసర్పంచ్ రాజు మాట్లాడే సోమవారం పరిష్కరించారు నాల్గవ వార్డులో కొద్దిరోజులుగా ఈ సమస్య ఉండటంతో విద్యుత్ అధికారులు మాట్లాడి 15 కెవి ట్రాన్స్ఫర్ వాళ్లను ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ వాట్సాప్ లో దేవరాజులకు వార్డు ప్రజలు తెలుపుతూ చుక్కాపూర్ గ్రామంలో కూడా పరిష్కారం తీర్చాలని కోరుతున్నాను



## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన మంత్రి




**రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణం పొన్నాల గార్డెన్ లో రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, గాంజగి నందయ్య. గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి 8వ వార్డులో అనుమల్ల రాజ్ కుమార్ ఘనవిజయం సాధించిన సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్, వార్డ్ మెంబర్లు అనుమల్ల రాజ్ కుమార్, అత్తినేని వనిత, ఎండి ముజాజ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చింది పెద్దపులి 2

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హెూబిల్ రెడ్డి డిసెంబర్ 16** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్పేట్ శివారు లో పంటచేర్ల వద్ద ఆదివారం దూడలపై పులి దాడి నేపథ్యంలో అటవీ అధికారులు రంగంలోకి దిగారు ఆ ప్రాంతం బాధ ముద్ర లోని పరిశీలించిన అధికారు లు అవి కచ్చితంగా పెద్దపులివే అన్న నిర్ధారణ ఇచ్చారు వెంటనే అక్కడికి చుట్టుపక్కల వారం ప్రాంతంలో కెమెరా టాప్స్ ఏర్పాటు చేశారు అది వారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చంపిన ప్రాంతంలో పులి సంచరించినట్లు కెమెరాలు రికార్డు అయింది జిల్లా ఆటో అధికారి భోగ నికిత ఆ ప్రాంతాన్ని నేను సందర్శించిన రైతులతో మాట్లాడారు పెద్దపులి ఎటువైపు నుంచి సిబ్బందితో సమీక్షించారు జిల్లాలో పెద్దపులి సంచారం నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు టైగర్ తిరిగిన ప్రాంతం అంతా వ్యవసాయ క్షేత్రాలే కావడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు నాట్లు వేయడానికి సన్నగా నవ్వుతున్న భయపడుతున్నారు జులై ఆగస్టు మాసంలో రామారెడ్డి మాచరెడ్డి సిరికొండ మండలాలు అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించి ఆవులపై దాడులు చేసింది అయితే దాని జాడ కోసం దాదాపు నెలరోజులు పాటు అట్టే అధికారం నిఘా వేసిన అది ఎటు వైపు వెళ్ళిందో తేల్చలేకపోయారు నాలుగు నెలల తర్వాత మరో పులి రావడం సంచలనంగా మారిందని మైదాన ప్రాంతంలో తిరుగుతున్న పెద్దపులి ఎవరిపై పంజా విసురుతుందని ఆందోళన చెందుతున్నారు పొలాల దగ్గరకు వెళ్లాలంటేనే రైతులు జంకుతున్నారు పెద్దపులి జార వెలుగు కోనాపూర్ యాడాల ఫరీద్ పేట బందరాసపల్లి గ్రామంలో పరిధిలోనికి ఎకరాలు పంట సాగు చేస్తారు అటువైపు పెద్దపల్లి రావడంతో రైతుల ఆందోళన వ్యక్తం అవుతుంది. అంబర్పేట ప్రాంతంలో పెద్దపులి జాడలు బయటపడిన నేపథ్యం అది ఎక్కడి నుంచి వచ్చిందని విషయం ఆటో అధికారులు దృష్టి సారించారు మన దగ్గర పొలాలు పులులు లేవన్న ఖచ్చితమైన అభిప్రాయంతో ఉన్న అటవీ అధికారులు అప్పట్లో జిల్లాల్లో



జరిగిన పెద్దపులి కవ్వల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వివిధ జిల్లాల తిరుగుతూ వచ్చిందని పేర్కొన్నారు సిరికొండ మాచరెడ్డి రామారెడ్డి మండలాల్లో దాన్ని కదలికలు బయటపడ్డాయి అయితే అప్పట్లో ట్రాక్ కెమెరా ద్వారా దాన్ని కదలికలు కనుక్కునే ప్రయత్నం చేసిన ఫలించలేదు స్పష్టం కాలేదు తాజాగా అంబర్పేట్ ప్రాంతాల్లో దూడలపై పెద్ద పులి దాడి చేయడం అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు దాని కదలికపై నిగాబెట్టారు ఇప్పటికీ కెమెరా చిక్కడం పెద్దపులి ఇదే ప్రాంతం నుండి ఉంటుందన్న నిర్ధారణ వచ్చారు మానేరు ప్రాజెక్ట్ బ్యాంక్ వాటర్ పరివాహక ప్రాంతంతో పాటు పల్వంచ వాగు పరివాహక ప్రాంతంతో తిరుగుతుండవచ్చని భావిస్తున్నారు అంబర్పేట శివారులో పెద్దపులి దాడులు చనిపోయిన దూడలు కళేబరాను సోమవారం మండల పశు వైద్యాధికారి శివకుమార్ సిబ్బంది పరిశీలించారు సంఘటన స్థలంబిలో పంచనామ నిర్వహించారు కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎమ్మెల్యే ఫారుక్ బీట్ ఆఫీసర్ పద్మశాలి పాల్గొన్నారు మందాపూర్ శివారులో పులి సంచరిస్తుందని గ్రామస్తులు సంచారం ఇవ్వడంతో సోమవారం అటవీశాఖ సిబ్బంది వచ్చి పాదం మూర్తి రాయడం సేకరించి ఎడ్ల కట్ట వాగు చివర్లు పులి సంచరించినట్లు గుర్తించారు రాత్రి సమయంలో ఎవరు అటవీ ప్రాంతంలో రాదని చాటింపు వేంచారు ఇందుమూలంగా పులితోపాటు ఎలుగుబంటి కూడా ఉందని నిర్ణయించబడినది

# అవినీతి రహిత కామారెడ్డికి కృషి చేయాలి

**మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్ రమణారెడ్డి**

**థాయిలాండ్ ఇవ్వకుండా గెలిస్తేనే ప్రజా సేవ చేస్తాం**

**కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్ రమణ రెడ్డి**

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 16** కామారెడ్డి జిల్లాలో అవినీతి రోహిత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వెంకట్రమణారెడ్డి సూచించారు సర్పంచ్ వార్ సభ్యులను కలిసి బిజెపి మద్దతు దారులను సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు మద్యం పంచుకుండా విజయం సాధించినప్పుడే ప్రజలు సేవ చేయగలమన్నారు ఎన్నికల్లో భారీగా ఖర్చు చేసి గెలిస్తే ప్రజలు సొమ్ము దారితప్పి అభివృద్ధి కొంటె పడుతుందన్నారు ప్రజాసేవ కోసమైతేనే రాజకీయం



లోకి రావాలని పిలుపునిచ్చారు ఓటర్ లు కూడా మద్యం డబ్బుకు లొంగకుండా నిజాయితీపరులకు రచ సేవకులను గెలిపించుకోవాలని కోరారు బిజెపి మద్దతు మధ్య డబ్బులు పంచకుండా పోటీ చేసి గెలుపొందడం అభినందన్ దగ్గర విషయం అన్నారు జెడ్పీటిసి ఎన్నికల్లోనే ఇదే విజయం స్ఫూర్తితో ముందుకు వెళ్తామన్నారు

## రేపు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులను కలవనున్న మంత్రి**




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 16** ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం (రేపు) పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కూడా మంత్రి అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థులకు సన్మానం




**జగిత్యాలటౌన్, డిసెంబర్ 16, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** మంగళవారం రోజున జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గం లోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లను మంగళవారం రోజున జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్మానించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర చాలాముఖ్యమని అన్నారు. ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా గ్రామపంచాయతీ అకౌంట్లోకి నిధులు వస్తాయని సర్పంచ్ లు మరియు పాలకవర్గ సభ్యులు ఎవరి బెదిరింపులకు భయపడవలసిన అవసరం లేదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటుందని ఈ సందరరేగా అన్నారు. మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని మళ్లీ తిరిగి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేసే వరకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన గంగపుత్ర అభ్యర్థులను సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం



**జగిత్యాల టౌన్, డిసెంబర్16, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రేకులపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ఉప సర్పంచ్ గంగపుత్ర ముద్దుబిడ్డ సాకపురం సత్తవ్వ, వార్డ్ మెంబెర్ సముద్రాల పుష్ప, గుమ్మల రమేష్ లను జగిత్యాల జిల్లా గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ వారు జగిత్యాల ఆఫీసులో అధ్యక్షులు సముద్రాల తిరుపతి ని కలవగా గెలిచిన వారికి గల్ఫ్ గంగ పుత్ర ఐక్యత సంక్షేమ సంఘము సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లెడ నరేష్ మేడి మురళి జెల్ల రాజేష్, గుమ్మల రాజయ్య, శాఖపుర రమేష్ జెల్ల రమేష్, శాఖపురం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు




**రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామం, డిసెంబర్ 16 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల్ జిల్లాలో పొన్నాల గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి సమక్షంలో చేతుల మీదుగా ఎంబారి గౌతమి వెంకటేష్, ఉపసర్పంచ్ గురు లింగం వినయ్ కుమార్, అత్తినేని వనిత, స్వతంత్ర అభ్యర్థి అనుమల్ల రాజ్ కుమార్, విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి చేతుల మీదుగా అనుమల్ల రాజ్ కుమార్ 8వ వార్డ్ మెంబర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అల్లిపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి అందుబాటులోకి తీసుకొని రావాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**జనవరి నాటికి ధంసలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి**
**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్ఓబీ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్–16** కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ధంసలాపురం వద్ద ఖమ్మం– దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఖమ్మంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. నమూనా మ్యాప్ లను చూసి ఏజెన్సీలకు సూచనలు చేశారు. నిర్మాణ దశలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలని, పనులను వేగవంతం చేసి జనవరి కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ఖమ్మం–దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరుపై బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. ఖమ్మం ప్రజలకు, ప్రక్క రాష్ట్రం వారికి ఈ జాతీయ రహదారి ఉపయోగపడుతుందని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, కాంక్రిట్ వాల్ జనవరి నాటికి పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో సేఫ్టీ నియమాలు పాటించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన సంవత్సరంలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ సర్వీస్ రోడ్లు, మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నేషనల్ హైవే పిడి దివ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు







**సీపీ గౌష్ ఆలం**

**జమ్మికుంట, డిసెంబర్ 16, అక్షర రేఖ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. మూడవదశ మండలాలు కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి గ్రామ పంచాయతీలు 111, మొత్తం పోలింగ్ కేంద్రాలు 1034, ముఖ్య భద్రతాంశాలు ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. సున్నిత, సమస్యాత్మక కేంద్రాలు గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు. బలగాల మోహరింపు ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. పోలింగ్ కేంద్రం నిబంధనలు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది కేటాయింపు మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం సుమారు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్లు, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178 హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సి.సి. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. కమ్యూనికేషన్ మరియు నిఘా సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు. నిషేధాజ్ఞలు శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. విజయోత్సవ ర్యాలీలపై నిషేధం ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మూడవ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలి:

**మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 16(అక్షర రేఖా న్యూస్):** నర్సాపూర్ పట్టణంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కళాశాలలో పోలీస్ సిబ్బందికి అవగాహనా కార్యక్రమం... నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, మొదటి విడత, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించినందుకు అదనపు ఎస్పీ అభినందించారు. మూడవ విడత ఎన్నికలను కూడా అదే విధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయాలు లేకుండా స్వేచ్ఛాయుతంగా తన ఓటు హక్కును వినియోగిం చుకోవాలని తెలిపారు. ఎన్నికలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అమలులో ఉండే ప్రవర్తనా నియమావళి, పోలింగ్ ప్రక్రియ, చట్ట విరుద్ధ ప్రచారాలు, తప్పుడు సమాచార వ్యాప్తిపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అలాగే, పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలను సిబ్బందికి వివరించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**20న మహాసభల విజయవంతానికి**
**యూనియన్ నేతల పిలుపు**




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 16** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మూడో మహాసభల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు కలెక్టర్ ను మహాసభలకు ఆహ్వానించారు. కలెక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. ఈనెల 20న ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో విజయవంతం చేయాల్సిందిగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 9 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నికరంగా పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వ సాగర్, కూరాకుల గోపి, ఆవుల శ్రీనివాస్, కొత్త యాకేష్, మానుకొండ రవి కిరణ్, పత్తి శ్రీను మధుశ్రీ, గణేష్, అర్షద్ తదితరులు ఉన్నారు.

# చిట్యాల మాజీ సర్పంచ్ వెంకటేశం తల్లి పట్లోరి.లలిత మృతి...



మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 16(అక్షర రేఖా న్యూస్): మెదక్ మండలం చిట్యాల మాజీ సర్పంచ్ పట్లోరి. వెంకటేశం తల్లి పట్లోరి. లలిత సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం చిట్యాల గ్రామానికి చేరుకొని పట్లోరి.లలిత మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ సర్పంచ్ వెంకటేశంను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తల్లి లలిత అనాగోగ్యంతో మృతి చెందడం చాల బాధాకరం అని అన్నారు. అదేవిదంగా పెరూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రామన్నగారి. శేఖర్ తండ్రి రామన్నగారి. పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం పేరూరు గ్రామం చేరుకొని పోచయ్య చిత్ర పటానికి పూలమాలలతో నివాళు లర్పించారు.శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం . ఆంజ గౌడ్ ,మాజీ ఎంపీపీ కొత్తపల్లి కిష్టయ్య,మాజీ ఎంపీటీసీ యాదగిరి, నాయకులు రామచంద్ర రెడ్డి, యదా గౌడ్,యాదగిరి, ఏగొండ తదితరులు ఉన్నారు.

## ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత



**జమ్మికుంట, డిసెంబర్ 16, అక్షర రేఖ :** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న సంపూర్ణ అనారోగ్యంతో గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. ఆమె కుటుంబానికి అండగా నిలిచేందుకు వైద్యాధికారి, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు అందరూ కలిసి రూపాయలు 45,500 నగదును ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం మంగళవారం అందించారు. ఈ సహాయం స్వర్గీయ సంపూర్ణ కుటుంబానికి కొంత ఊరట ఇస్తుందని వైద్యాధికారి డాక్టర్ వరుణ తెలిపారు. వైద్యాధికారి, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు రమ, మనీ, ఆశ కార్యకర్తలు దీపిక, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి

**విద్యార్థులు ఆట పాటలతో విద్య ను కొనసాగించాలి**
**పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్**




**జమ్మికుంట, డిసెంబర్ 16, గాండీవం :** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల క్రీడలకు నిలయంగా మారిందని, ఇట్టి క్రీడలు విద్యార్థులకు మానసిక ఆహ్లాదాన్ని కలిగిస్తాయని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం వేళ క్రీడలకు ఒక పీరియడ్ కేటాయించనైనదని. అట్టి పీరియడ్ లో విద్యార్థులు పిడి (ఫిజికల్ డైరెక్టర్) నేర్పించే ఆటలు, ఆస్వాదించాలని క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు కబడ్డీ, కోకో, రన్నింగ్ రేస్, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడా సామర్థ్యాలను పెంపొందించుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలను కూడా సంపాదించుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతమైన శరీరంలో పటిష్టమైన మనస్సును రూపొందించడమే "విద్య" అని అట్టి విద్యను కేవలం నాలుగు గోడల మధ్యనే కాకుండా ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ ల ద్వారా కూడా విద్య నేర్చుకోవాలని, క్రీడలపై ఆసక్తిని పెంపొందించే దిశగా అడుగులు వేయాలని పిడి హేమలత తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సిబ్బంది వెంకట్ రెడ్డి, జ్యోతి, డి.వరదరాజు, పి. సంపత్, రాం.రాజయ్య, బోధనేతర సిబ్బంది ఎల్లయ్య, తిరుమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కాంగ్రెస్ నాయకులకు, అనుబంధ సంఘ అధ్యక్షులకు,కార్యవర్గ సభ్యులకు,ప్రస్తుత, మాజి ప్రజా ప్రతినిధులకు,కార్యకర్తలకు,అభిమానులకు మనవి.

**ఆ స్కీమ్‌పై కేంద్రం కుట్ర' అంటూ..**
**మహేశ్ కుమార్ గౌడ్ కీలక పిలుపు**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 16**దజాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఏఐసీసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఏఐసీసీ ఆదేశాల మేరకు, టి పి సి సి పిలుపు మేరకు రేపు 17న రాష్ట్ర వ్యాప్త పి 8పిలుపు లో భాగంగా మహాత్మా గాంధీ చిత్ర పటాలతో నిరసన కార్యక్రమం. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం పక్కకు జరగాలని కుట్ర చేస్తుందని అన్నారు. పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఈ పథకం ఉపయోగ పడుతోందని అన్నారు. అందుకు నిరసనగా రేపు 17- 12- 2025 న ఉదయం 11.30 నిమిషాలకు నిరసన కార్యక్రమం కలదు, శ్రేణులు అందరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు.

## నూతనంగా గెలుపోందిన గ్రామ పంచాయతీ పాలకవర్గాల సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 16** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం మధిర,ఎర్రుపాలెం,బోనకల్ మండలాల్లో నూతనంగా గెలుపోందిన గ్రామ పంచాయతీ పాలకవర్గాల సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..

# మూడవ విడత ఎన్నికల నిర్వహణకు జిల్లాలో పటిష్ట భద్రత..

**7 మండలాలను 40 రూట్లుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

**ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ లు, డియస్పి ల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీం లు ఏర్పాటు**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు – జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 16(అక్షర రేఖా న్యూస్): మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా వ్యాప్తంగా 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించినట్లు తెలిపారు.మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని ఎస్పీ సూచించారు. శివంపేట్, మండలంలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.కే. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఎస్పీ భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 7 మండలాలను మొత్తం 40 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, డియస్పి ల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రూట్లు, వాటి పరిధిలో ఉన్న గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, అక్కడ నియమించిన పోలీసు అధికారుల వివరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో అనవసర వ్యక్తులను అనుమతించకూడదని తెలిపారు. ఓటర్లు సెల్‌ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంక్ బాటిల్స్, ఇతర హానికర వస్తువులు తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,ఆర్ఐ శైలందర్, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దగోపతి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పర్వం రాసవత్తరంగా జరిగింది.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 16** మాగ్రామ సీనియర్ నాయకులు, కొణిజర్ల మండల అధ్యక్షులు, పీసీసీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలు పక్కన పెట్టి అధికార మదం తో పార్టీ పరువును పణంగా పెట్టి తన సామాజిక వర్గానికి (కమ్మ)చెందిన టీడీపీ అభ్యర్థి కి కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలఆశలపై నీళ్లు చల్లాడు. మొదట కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ మహిళను అభ్యర్థి గా పెడతానని ఆశపెట్టి...మోసంచేసాడు. కుదరదు నాభార్యనే అభ్యర్థి అని ఖరారు చేసాడు. అయిన సరే అన్నారు. నామినేషన్ ఆఖరి అరగంట లో లోపాయి కారి ఒప్పందం ఏంజరిగిందో అసలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినేనామినేషన్ లేకుండాచేసి టీడీపీ కి కట్టబెట్టాడు. అదిజరుగుతుందని నేను ముందే పసిగట్టాను... అధికార పార్టీ అభ్యర్థి లేకపోతేపార్టీ కి నష్టం జరుగుతుంది గెలిచిన, ఓడినా పార్టీ పరువు కాపాడాలి అనుకుని మొదటిరోజే కాంగ్రెస్ అభ్యర్థిగా నాభార్యను నామినేషన్ వేయించాను. ఆ పర్వం ముగిసింది.అప్పటినుండి మొదలయ్యింది నాపైన ఒత్తిడి, టీడీపీ అభ్యర్థి ని ఏకగ్రీవంచెయ్యాలి అని అనేక మందితో ఒత్తిడి తీసుకొచ్చాడు. నా కుటుంబసభ్యులను బెదిరించాడు. అయినా పార్టీ ని గెలిపించాలనే ఆశయంతో ముందుకెళ్ళాను.నాకు ఒక్కటే నమ్మకం మన ఊర్లో కాంగ్రెస్ బలంగా ఉంది నాకుప్రజలతో సన్నిహిత్యం ఉన్నది. అందుకే పార్టీ జెండాను క్రింద పడకుండా ఒక్కడినే పోరాడి యుద్ధం చేశాను. నేను ఓడినా నైతికంగా ప్రజలు నన్ను 780ఓట్లు వేసి గెలిపించారు. వారికీ పేరుపేరునా ధన్యవాదములు. నేను ప్రజల్లో తిరుగుతూనే ఉంటా. ప్రజలు బావుండాలి, ప్రజాప్రభుత్వం బావుండాలి. రేవంతన్న పాలనలో మంత్రివర్గం చాలా కష్టపడుతున్నారు. పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసే ఇలాంటి నాయకులను శిక్షించాలి. నాకర్థంకాని విషయం ఏంటంటే తానొక సీనియర్ నాయకులు కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు... తన స్వంత ఊరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేరా? ఆశ్చర్యంగా ఉంది. ఓహో తాను తప్ప వేరే బలహీన వర్గాలు గొప్ప స్థానాలకు వెళ్ళకూడదు అని. ఎప్పుడు ఆయన చెప్పినట్లే నడవాలి. ఆయన చెప్పిన వారికే ఓటయ్యాలి....అందుకే నేను దళిత బిడ్డను కాబట్టి నా భార్య ను ఓడించి కాంగ్రెస్ పార్టీ కి మాయని మచ్చల మిగిలాడు. పార్టీ పరువు తీసాడు. పెద్దగోపతి లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి కారణం ఆయనే కనుక దానికి నైతిక బాధ్యత వహించాలి. జిల్లా అధ్యక్షులు వారు తనను పదవిలో కొనసాగిస్తారో లేదో అంత వారిష్టం. నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తాను అనడం కొసమెరుపు.




అసలు పార్టీ ని నిలబెట్టింది ఎవరో మీరే చెప్పండి. పెద్దగోపతి లో ఓటర్ల సంఖ్య... 3413...పోలైన ఓట్లు 2952.నమోదు కానివి.. 461...దానిలో సర్పంచ్ అభ్యర్థులు పిడియాల, రమాదేవి కి 50ఓట్లు. పెంబుల, కళ్యాణి కి.. 780ఓట్లు. వెల్నాటి, సునీత కి 2039...నోటా కి 22...చెల్లనివి... 60.ఇది పెద్దగోపతి రిపోర్ట్. రంజిత్ కి కాంగ్రెస్ లో ఇంత,లి సపోర్ట్ ఉంది. అందరు గమనించగలరు.

# ఆస్ట్రేలియా నిందితుల కేరాఫ్ హైదరాబాద్?



**హైదరాబాద్ :** ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ బాండీ బీచ్‌లో డిసెంబర్ 14 సాయంత్రం జరిగిన దారుణమైన షూటింగ్ ఘటనలో 15 మంది మరణించగా, 24 మందికి గాయాలయ్యాయి. దాడి చేసినవారిని తండ్రికొడుకులు అయిన సజీద్ అక్రమ్, నవీద్ అక్రమ్ గా గుర్తించారు. సజీద్ ఘటనాస్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించాడు. నవీద్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విరిద్దరూ మొదట పాకిస్తాన్ నుంచి వలస వచ్చారని అనుకున్నారు. కానీ వారు భారత్ లోని హైదరాబాద్ నుంచి వచ్చినట్లుగా తాజాగా గుర్తించారు. సజీద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. అక్కడ క్రిస్టియన్ మహిళను పెళ్లి చేసుకున్న తర్వాత కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుందని ఇక్కడి అతని బంధువులు చెబుతున్నారు. సజీద్ తల్లి ఇప్పటికీ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ అతను ఆమె గురించి ఎన్నడూ అడిగి తెలుసుకోలేదని సోదరుడు తనను సంప్రదించిన మీడియా ప్రతినిధులకు చెబుతున్నాయి. ఆస్తి పంపకాల కోసమే ఓ సారి సజీద్ హైదరాబాద్ వచ్చినప్పుడు సోదరులతో గొడవ పడినట్లుగా తెలుస్తోంది. అధికారులు కుటుంబాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మిగతా కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించనున్నారు. సజీద్ తండ్రి సౌదీ అరేబియాలో ఉపాధి కోసం వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ కొనుగోలు చేశాడు. డిసెంబర్ 14న బొండి బీచ్ సమీపంలోని పార్క్‌లో హనుక్కా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇద్దరు షూటర్లు ఫుట్‌బ్రిడ్జ్ నుంచి కాల్పులు ప్రారంభించారు. ఒకరు నలుపు దుస్తులు, మరొకరు తెలుపు ప్యాంట్ ధరించి ఉన్నారు. దాడి మొదలై మూడు నిమిషాలకు 43 ఏళ్ల అహ్మద్ అల్-అహ్మద్ అనే వ్యక్తి ఒక షూటర్‌ను వెనుక నుంచి దాడి చేసి ఆయుధాన్ని లాగేశాడు. అతను గాయపడ్డాడు కానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతన్ని “హీరో”గా కొనియాడుతున్నారు. పోలీసులు షూటర్లతో కాల్పులు జరిపి సజీద్‌ను అక్కడే చంపారు. నవీద్‌ను గాయపరిచారు. సజీద్‌కు ఆరు ఆయుధాలకు లైసెన్స్ ఉంది. దాడికి ముందు తండ్రి-కొడుకు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి 28 రోజులు ఉన్నారు. ఆ ప్రయాణం దర్యాప్తు చేస్తున్నారు. కారులో ఇస్లామిక్ స్టేట్ జెండాలు, బాంబులు దొరికాయి. దీంతో ఉగ్రవాద శిక్షణ కోసం వెళ్లి వచ్చారని అనుమానిస్తున్నారు. అసలేం జరిగిందంటే ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు సాజిద్ అక్రమ్ (50) ఇండియన్ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి వచ్చినట్లు తెలిపారు. అతడు కుమారుడు, మరో నిందితుడైన నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌తో ప్రయాణించారని, ఇద్దరూ నవంబరు 1న సిడ్నీ నుంచి వచ్చి నవంబరు 28 వరకు ఉన్నారని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ విభాగం అధికార ప్రతినిధి డానా సాండోవోల్ మాట్లాడుతూ... సాజిద్, నవీద్‌లు తాము దావో నగరానికి వెళ్తున్నామని డిక్లరేషన్ ఇచ్చి, సిడ్నీకి రిటర్న్ టిక్కెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. సాజిద్ అక్రమ్ భారత్ పాస్‌పోర్ట్, అతడి కుమారుడు నవీద్ ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించారని చెప్పారు.ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నాయని తెలిసింది. ఆ దేశ దక్షిణ ప్రాంతంలో ఇవి కొంత ప్రభావాన్ని చూపాయి. 2017 మరావి ముట్టడి సమయంలో ప్రభావం చూపిన ఉగ్రమూక దక్షిణ మిండానావో ద్వీపంలో ప్రస్తుతం బలహీన పడి చిన్న సమూహాలకే పరిమితమైంది. ‘ప్రాథమిక నివేదికలు ఐఎస్ ప్రేరణతో జరిగిన ఉగ్రదాడిని సూచిస్తున్నాయి.. తండ్రీకొడుకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు’ అని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బారెట్ మీడియాకు తెలిపారు. కాగా, సాజిద్ హైదరాబాద్‌లోనే పాస్‌పోర్ట్ పొందినట్టు గుర్తించారు. స్టూడెంట్ వీసాతో 1998 నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. 2001లో పార్ట్నర్ వీసా, 2002లో రెసిడెంట్ రిటర్న్ వీసా పొందాడని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఐరోపాకు చెందిన మహిళ వెనరా గ్రోసాను వివాహం చేసుకున్న సాజిద్‌కు కుమారుడు నవీద్, కుమార్తె ఉన్నారని, వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గత 25 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు వచ్చి వెళ్లాడని అన్నారు. 2017లో తన తండ్రి మరణించినప్పుడు వచ్చినా అంత్యక్రియలకు మాత్రం హాజరుకాలేదు, తర్వాత 2022లో టోలిచౌక్‌లోని తమ ఆస్తులను అమ్ముకోడానికి వచ్చాడని డీజీపీ వివరించారు. ఇప్పటికీ సాజిద్ వద్ద ఇండియన్ సాప్‌పోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌లో బీకామ్ చదివిన సాజిద్‌పై ఇక్కడ ఎటువంటి క్రైమ్ రికా?ర్డులు లేవని వివరించారు.

## రెండో విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 16(అక్షర రేఖా న్యూస్):** మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను గ్రామ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 161 సర్పంచ్ స్థానాలకు, 1220 వార్డు స్థానాలకు మూడో విడత ఎన్నికలకు ఏర్పాటులు పూర్తి చేయడం. ఈ జరిగిందని, విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణగా విధులు నిర్వహించడానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్సులతో బయలుదేరడం జరిగిందని,పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మొదటి రెండో విడత పోలింగ్ నమోదులో మెదక్ జిల్లా 89 నమోదయిందని రాష్ట్రంలో 05 స్థానంలో ఉన్నదన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతం నమోదులో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు..గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలు జరుగు ఆయా మండలాల గ్రామపంచాయతీలలో 163 చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు.పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోబడునని అన్నారు. 15 సాయంత్రం ఐదు గంటల నుండి 163 బి. ఎన్.ఎస్ చట్టం 18 వ తారీకు ఉదయం 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

**కరీంనగర్ :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. “మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం” అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయ తీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు.

## కూకుట్ పల్లిలో వైసీపీ ధర్నాలు

**కరీంనగర్ :** వైఎస్ఆర్‌సీపీ తెలంగాణలో రాజకీయాలు చేస్తోంది. అయితే తెలంగాణ మొత్తం కాదు. హైదరాబాద్‌లోనే. అంటే.. హైదరాబాద్ మొత్తం కూడా కాదు. కూకట్ పల్లిలో మాత్రమే .. ఇంకా చెప్పాలంటే.. కూకట్ పల్లిలో ఓ ఏరియాలో మాత్రమే వైసీపీ రాజకీయాలు చేస్తోంది. వైఎస్ఆర్ విగ్రహం ఉన్న చోట తరచూ ధర్నాలు చేస్తున్నారు. సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే అక్కడ ధర్నాలు చేసేది.. సంతకాలు సేకరించేది తెలంగాణ రాజకీయాల కోసం కాదు.. ఏపీ రాజకీయాల గురించే. కాస్త విచిత్రంగా ఉన్నా వైసీపీ.. ఏపీ రాజకీయాలను హైదరాబాద్‌లో చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. కేపీహెచ్‌బీలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ అధికార ప్రతినిధి షర్మిల, కారుమూరి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.. మరికొంత మంది కలిసి ధర్నా చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని.. అన్యాయంగా జైలుకు పంపుతోందని .. వెంటనే విడుదల చేయాలని ఈ ధర్నా చేశారు. పిన్నెల్లి అరెస్టుకు..కూకట్ పల్లికి సంబంధం లేదు కానీ.. వైసీపీ నేతలు అక్కడ ధర్నా చేసేశారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ముందే అదే ప్రాంతంలో ఏపీలో వైసీపీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమాన్ని నిర్వహించారు. ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ కోటి సంతకాలను వైసీపీ సేకరించింది. ఏపీతో పాటు హైదరాబాద్ లోనూ ఈ కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించింది. శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కూడా వచ్చారు. అప్పుడే చాలా మంది ఏపీలో రాజకీయానికి తెలంగాణలో సంతకాలు సేకరించడం ఏమిటని సెటైర్లు వేశారు. ఇప్పుడు పిన్నెల్లిని అరెస్టు చేయడంతో మరోసారి ఆయన కోసం అక్కడే ధర్నా చేశారు. అయితే వైసీపీ నేతల తీరు మాత్రం కొంత మందికి విచిత్రంగా ఉంది. ఏపీ రాజకీయాల కోసం కూకట్ పల్లిలో వైసీపీ బ్రాంచ్ ను ప్రారంభించారని సెటైర్లు వేస్తున్నారు. వైసీపీ అధికార ప్రతినిధిగా ఉన్న శ్యామలతో పాటు కారుమూరి వెంకటరెడ్డి, మరికొంత మంది వైసీపీ నేతలు కూకట్ పల్లిలో నివాసం ఉంటారు. వారు ప్రతి దానికి హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లి ధర్నా చేయడం సమయం వృధా అని.. కూకట్ పల్లిలోనే వైఎస్ఆర్ విగ్రహం వద్ద ధర్నాలు చేసి.. సోషల్ మీడియాలో, మీడియాలో ప్రచారం చేసుకుంటే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే .. కూకట్ పల్లిలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని చెబుతున్నారు. షార్ట్

# ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించండి

-మొదటిపేజీ తరువాయి

విద్యారంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని విజ్ఞప్తి చేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, విద్యారంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపుతున్న చొరవను నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి.. ఎస్పీసీకి సంబంధించిన వివరాలను అందజేయాలని సూచించారు.



**ఐఐఎం మంజూరు చేయండి**

తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విద్యాసంస్థను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్ ఆవరణలోని ఆయన చాంబర్‌లో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ లోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. 'ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించాం.
ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉంది. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేస్తే.. అవసరమైన వసతుల కల్పనకు మేం సిద్ధంగా ఉన్నాం. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీతోపాటు అనుకూల వాతావరణం ఉంది'అని ధర్మేంద్ర ప్రధాన్‌కు వివరించారు. పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని రేవంత్ కోరారు.
కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలుబీ హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలు, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం చెప్పారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**సోనియాతో భేటీ**

ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందజేశారు. ప్రజాపాలనలో రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సోనియా ఆకాంక్షించారు.

# మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే..

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

'ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్‌నగర్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణభవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల కోసం సీఎం స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలు, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరి తెగించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.




**బెదిరింపులకు సర్పంచ్‌లు లొంగొద్దు**

ఎవరి బెదిరింపులకు సర్పంచ్‌లు లొంగవద్దని కేటీఆర్ సూచించారు. 'ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి మీ అబ్బ సొత్తు కాదు.. మీ అత్త సొత్తు కాదు'అన్నారు. రేవంత్‌రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తు న్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచ్‌లకే ఉంటుందన్నారు. ఎవడైనా అడ్డు తగిలితే తాట తీసి లైన్‌లో పెట్టాలని కార్యకర్తలకు తెలిపారు. రెండేళ్లైనా ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం..ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తుందని ప్రశ్నించారు. 'కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావా ల్సిన రూ.3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జాజుల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇన్‌చార్జ్ జాన్సన్‌నాయక్ పాల్గొన్నారు.

# నాగారం భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఊరట

న్యూఢిల్లీ

నాగారం భూదాన్ భూముల వ్యవహారంలో తెలంగాణకు చెందిన ఐఏఎస్, ఐపీఎసలకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ భూముల విషయంలో తాము జోక్యం చేసుకోలేమని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి కారణాలేవీ కనిపించడం లేదని స్పష్టం చేసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల కొనుగోలులో అక్రమాలు జరిగాయంటూ బీర్ల మల్లేశ్ హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూముల విక్రయాల్లో అక్రమాలు జరిగాయని తన పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. దీంతో ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని, వాటిపై ఎలాంటి లావాదేవీలు, నిర్మాణాలు చేపట్టరాదంటూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అయితే సింగిల్ జడ్జి తీర్పును డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేయగా, పిటిషనర్ ఆరోపణలన్నీ 181, 182 సర్వే నంబర్లలోని భూములకు సంబంధించివేనని ధర్మాసనం తెలిపింది. పిటిషనర్ ఎక్కడా ఐఏఎస్, ఐపీఎసలు కొనుగోలు చేసిన 194, 195 సర్వే నంబర్లలోని భూముల గురించి ప్రస్తావించలేదని పేర్కొంది. ఈ రెండు సర్వే నంబర్లలో ఉన్నవి పట్టా భూములేనని, ఇవి భూదాన్ భూములు కాదంటూ భూదాన్ బోర్డు కూడా వాటిని విడుదల చేసిందని గుర్తు చేసింది. అధికారులు కొనుగోలు చేసిన భూములపై ఎలాంటి ఆరోపణలు లేవని డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. 181, 182 సర్వే నంబర్లలో మాత్రం సింగిల్ జడ్జి ఉత్తర్వులు కొనసాగుతాయని తెలిపింది. అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును బీర్ల మల్లేశ్ ఈ ఏడాది అక్టోబరు 15న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మొత్తం 150 మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్ మంగళవారం జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి తమకు ఎటువంటి కారణం కనిపించడం లేదంటూ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది.



## తెలంగాణ నీటి హక్కులను కాపాడండి

-మొదటిపేజీ తరువాయి

సంఘం(సీడబ్ల్యూసీ), ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖను ప్రతివాదులుగా చేర్చింది. గోదావరి ట్రైబ్యునల్, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014ను ఉల్లంఘిస్తూ ఏపీ ప్రభుత్వం పోలవరం–నల్లమలసాగర్ పనులు చేపట్టాలని నిర్ణయించిందని రిట్ పిటిషన్‌లో గుర్తు చేసింది. ఈ కేసులో తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించనున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా..**

పోలవరం–బనకచర్ల అనుసంధానం కోసం 2024లో ఏపీ ప్రభుత్వం కాన్సెప్ట్ నోట్‌ను సిద్ధం చేసినట్లు తెలంగాణ సర్కారు తెలిపింది. 2025 మేలో కేంద్ర ప్రభుత్వానికి ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్)ను అందించగా.. దీనికన్నా ముందే పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు చేసిందని గుర్తుచేసింది. అయితే కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిపుణుల మదింపు కమిటీ ఈ ప్రాజెక్టును తిరస్కరించిందని పేర్కొంది. తొలుత పోలవరం–బనకచర్ల, ఇప్పుడు పోలవరం–నల్లమలసాగర్‌ను ప్రతిపాదించారని నివేదించింది. తొలిదశలో 33 వేల క్యూసెక్కులు కుడి ప్రధాన కాలువ(ఆర్ఎంసీ) ద్వారా రోజూ తరలించేలా పనులు చేపడుతున్నారని, దీనికోసం డీపీఆర్ సిద్ధం చేసేలా ఈ–ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ పిలిచారని, ఇది చట్టవిరుద్ధమని పేర్కొంది. పలుమార్లు ఈ అంశంపై కేంద్రానికి నివేదించినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గత్యంతరం లేకనే రిట్ పిటిషన్ దాఖలు చేస్తున్నామని తెలిపింది. నీటిపై అదనంగా హక్కులు పొందేందుకే ఏపీ ఈ ప్రాజెక్టులను చేపడుతోందని నివేదించింది. ప్రస్తుతం వానాకాలంలో 15 రోజులు మాత్ర మే ఉండే ముప్పు.. పోలవరం విస్తరణ పనులతో 100 రోజులకు పెరగనుందని గుర్తుచేసింది. పోలవరంలో నీటిని నిల్వ చేస్తే తెలంగాణలో 55 కిలోమీటర్ల మేర నది గర్భంలో నీరుండే అవకాశం ఉంటుందని, అదే జరిగితే 36 ఉప నదుల ప్రవాహం సజావుగా గోదావరిలో కలిసే వీల్లేకపోవడంతో పాటు ముంపు ప్రమాదం ఉందని తెలిపింది. భ ద్రాద్రి ఆలయం, మణుగూరు భారజల కేంద్రానికి ముప్పు ఉందని.. అంతేగాక గోదావరి నుంచి కృష్ణాలో నీటిని పోసి, అక్కడి నుంచి తరలించడం వల్ల తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో సాగు, తాగునీటికి ఇబ్బందులు వస్తాయని తెలిపింది. పోలవరం–నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తక్షణమే ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించాలని, ఈ విషయంలో ఎటువంటి సహాయం అందించవద్దంటూ కేంద్రాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేసింది

## వాళ్లు మెంటలోళ్లు..!



-మొదటిపేజీ తరువాయి

సూచనలు చేశారు. అక్కడ చర్చించిన విషయాలు బయటకు చెప్పొద్దని ప్రధాని స్వయంగా ఆదేశించారు. అయినా.. ఎవరో మెంటలోళ్లు అక్కడ జరిగింది వేరైతే మీకు చెప్పింది వేరు. వాళ్లెవరో చెబితే చర్యలు తీసుకుంటాం' అని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ ఉండటం దురదృష్టకరం: మోదీపై ఏఐసీసీ అగ్రనేత రా హుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఢి ల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ఓట్‌చో ర్%–%గద్దీ ఛోడ్ మహాధర్నాలో ప్రధానిపై రాహుల్ తీవ్ర వ్యా ఖ్యలు చేయడం సరికాదు. ప్రధాని స్థాయిని తగ్గించేలా రా హుల్ వ్యాఖ్యలున్నాయి. రాహుల్ లాంటి ప్రతిపక్ష నేత మన కు ఉండటం దురదృష్టకరం' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై చర్చించా...**

'తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సోమవారం చర్చించాను. 42 రైల్వేస్టేషన్ల పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయడంపై చర్చించాం. రూ. 400కోట్లతో హైదరాబాద్ నుంచి యాదగి రిగుట్ట వరకు పొడిగించాల్సిన ఎంఎంటీఎస్ రెండో దశపైనా మాట్లాడాం. కొమురవెల్లి మల్లన్న రైల్వేస్టేషన్ నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని కోరాను' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఏజెన్సీలో బలగాలకు చిక్కిన మావోయిస్టులు!



మంచిర్యాల

ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన డీమీసీఎం(డివిజన్ కమిటీ) ఇన్‌చార్జ్‌తో సహా మొత్తం 16 మంది మావోయిస్టులు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అడవుల్లో పోలీసు బలగాలకు చిక్కినట్టు సమాచారం. కొద్దిరోజుల క్రుితం సిర్పూర్ యూ మండలం బాబ్జిపేట, కకర్‌బుడ్డి ఏజెన్సీ ప్రాంతంలోకి వచ్చిన కామారెడ్డి జిల్లాకు చెందిన డీవీసీఎం ఎర్రగొల్ల రవితో మరో ఇద్దరు డీవీసీఎం కేడర్‌తోపాటు 16 మంది పోలీసుల అదుపులో ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. వీరిని ఏకే 47, ఇన్సాస్ రైఫిల్ వంటి ఆయుధాలతో సహ అదుపులోకి తీసుకున్నట్టుగా తెలిసింది. దీనిపై పోలీసులు మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయడం లేదు. మొుదటగా రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడె చొక్కారావు అలియాబుస్ దామోదర్ ఉన్నట్టు ప్రచారం జరిగింది. అయితే పట్టుబడిన వారిలో ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చినవారు ఉన్నారు. వీరిలో 9 మంది మహిళా మావోయిస్టులు ఉన్నట్టు తెలిసింది. నిఘా వర్గాల సమాచారంతో కొద్ది రోజులుగా ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి, సిర్పూర్ యూ ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక పొులీుసులతో కలసి భద్రతా బలగాలు ఆపరేషన్ నిర్వహిస్తుున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో మావోల కదలికలు గుర్తించి దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఆపురేషన్ కగార్ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర నిర్బంధ పరిుస్థితులు ఏర్పడడంతో సేఫ్ జోన్‌గా భావించి వీరంతా ఏజెన్సీకి వచ్చారా, లేక పోలీసులకు లొంగుబాటులో ఇది ఓ భాగమా? ఇంకా ఏదైనా కారణమా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

# భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు

**అమ్మాన్**

భారత్–జోర్డాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెండు రెట్లు వృద్ధి చెందాలని, రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. భారత్‌లో ఆర్థిక అభివృద్ధికి అత్యధిక అవకాశాలు ఉన్నాయని, భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని జోర్డాన్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ మంగళవారం రాజధాని అమ్మాన్‌లో జోర్డాన్ రాజు అబ్దుల్లా–2, యువరాజు అల్ హుస్సేన్‌తో కలిసి బిజినెస్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు తీస్తోందని చెప్పారు. త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో వ్యాపార అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. 140 కోట్ల మందితో కూడిన వినియోగ మార్కెట్, బలమైన తయారీ కేంద్రాలు, స్థిరమైన, పారదర్శక ప్రభుత్వ విధానాలు భారత్ సొంతమని వెల్లడించారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. భారత్%–%జోర్డాన్ మధ్య చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ఈ బంధం మరింత బలపడనుందని ఉద్ఘాటించారు. ఇరుదేశాల ఆర్థిక సంబంధాలు బలోపేతం కావాలని చెప్పారు.

**పరస్పరం సహకరించుకుంటూ ముందుకెళ్లాలి**

"భారత ఆర్థిక వ్యవస్థ 8 శాతానికిపైగానే వృద్ధి సాధిస్తోంది. ఉత్పత్తికి ప్రోత్సాహం ఇచ్చే పాలన, నవీన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చే విధానాల వల్ల జీడీపీ అత్యధికంగా నమోదవుతోంది. జోర్డాన్‌కు మూడో అతిపెద్ద వ్యాపార భాగస్వామి భారత్. నేటి వ్యాపార ప్రపంచంలో అంకెలే కీలకం. కానీ, నేను అంకెలు వల్లెవేయడానికి ఇక్కడికి రాలేదు. గణాంకాలకు అతీతంగా జోర్డాన్‌తో దీర్ఘకాలిక, విశ్వసనీయ సంబంధాలు నిర్మించుకోవడానికి వచ్చా. ఇరుదేశాల నాగరికతల మధ్య చక్కటి సంబంధాలున్నాయి. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దాం. ఇండియాలో డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, ఐటీ, ఫిన్‌టెక్, హెల్త్‌టెక్, అగ్రిటెక్ రంగాలతోపాటు విభిన్న స్టార్టప్‌లలో పెట్టుబడులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఫార్మా, వైద్య పరికరాల తయారీ రంగాలు ఇండియాకు ప్రధాన బలం.

భౌగోళికంగా కీలక స్థానంలో జోర్డాన్‌కు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. ఫార్మా, వైద్య పరికరాల విషయంలో పశ్చిమ ఆసియా, ఆఫ్రికా దేశాలకు జోర్డాన్ ఒక హబ్‌గా మారాలి. అలాగే వ్యవసాయం, కోల్డ్ చైన్, ఫుడ్ పార్కులు, ఎరువులు, మౌలిక సదుపాయాలు, ఆటోమొబైల్, హరిత రవాణా, సాంస్కృతిక పర్యాటకం వంటి రంగాల్లో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకెళ్లాలి. పునరుత్పాదక ఇంధన వనరులు, నిర్లవణీకరణ, నీటి శుద్ధి, పునర్వినియోగం వంటి అంశాల్లో రెండు దేశాల్లో పారిశ్రామిక వర్గాలు భాగస్వామ్యం ఏర్పర్చుకోవాలి" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా%–%2తో మాట్లాడుతూ.. తమ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, భారత ఆర్థిక వృద్ధి ఒక్కటైతే ఇక తిరుగుండదని అన్నారు. దక్షిణాసియా, పశ్చిమాసియా మధ్య ఎకనామిక్ కారిడార్‌ను సృష్టించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**అబ్దుల్లా%–%2తో మోదీ భేటీ**

ప్రధాని మోదీ జోర్డాన్ రాజు అబ్దుల్లా%–%2తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భారత్, జోర్డాన్ ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. పునరుత్పాదక ఇంధన వనరులు, నీటి నిర్వహణ, డిజిటల్ మార్పు, సాంస్కృతిక సంబంధాలు సహా కీలక రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై చర్చలు జరిపారు. రెండు దేశాల పౌరుల అభివృద్ధి, సౌభాగ్యానికి నూతన ద్వారాలు తెరుచుకుంటాయని మోదీ ఉద్ఘాటించారు. జోర్డాన్ పర్యటన ఫలవంతంగా సాగిందని పేర్కొన్నారు. జోర్డాన్ రాజుకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అబ్దుల్లా%–%2, మోదీ ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఇరుదేశాల సంబంధాల్లో పురోగతి పట్ల హర్షం వ్యక్తంచేశారు. నరేంద్ర మోదీ మంగళవారం జోర్డాన్ పర్యటన ముగించుకొని ఇథియోపియాకు చేరుకున్నారు.

**కారు నడుపుతూ మోదీని తీసుకెళ్లిన యువరాజు**

ప్రధాని మోదీ పట్ల జోర్డాన్ యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లా%–%2 ప్రత్యేకంగా గౌరవాభిమానాలు ప్రదర్శించారు. మంగళవారం తానే స్వయంగా కారు నడుపుతూ మోదీని జోర్డాన్ మ్యూజియానికి తీసుకెళ్లారు. భారత్%–%జోర్డాన్ మధ్యనున్న స్నేహ సంబంధాలను మరోసారి చాటిచెప్పారు. మహ్మద్ ప్రవక్త వంశంలో 42వ తరానికి చెందిన వారసుడు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లా%–%2. మ్యూజియంలో జోర్డాన్ చరిత్ర, సంస్కృతిని తనకు కళ్లకు కట్టేలా వివరించినందుకు యువరాజుకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అల్ హుస్సేన్‌తో ఎన్నో అంశాలపై చర్చించానని, జోర్డాన్ ప్రగతి పట్ల ఆయన తపన ఎంతగానో ఆకట్టుకుందని వెల్లడించారు. జోర్డాన్ మ్యూజియాన్ని 2014లో నిర్మించారు. ఇందులో ఎన్నో విలువైన కళాఖండాలు, వస్తువులు ఉన్నాయి.

# ప్రాణాలు తీసిన పొగమంచు

**మథుర**

చిమ్మచీకట్లో శీతాకాలపు పొగమంచు ఉత్తరాదిన పలువురికి యమపాశంగా మారింది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే రహదారిపై దట్టంగా అలుముకున్న పొగమంచు 13 మంది ప్రయాణికుల ప్రాణాలను అనంతలోకాల్లో కలిపేసింది. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో ముందుఏముందో కనపడనంతగా విపరీతంగా ఉన్న పొగమంచు కారణంగా ఆగ్రా%–%నోయిడా పరిధిలో రహదారిపై ఎనిమిది బస్సులు, మూడు చిన్న వాహనాలు ఒకదానికి వెంట మరోటి ఢీకొని ధ్వంసమయ్యాయి. వీటిల్లో చిక్కుకుపోయి రక్తమోడుతూ 13 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. 43 మంది క్షతగాత్రులను హుటాహుటిన ఆగ్రాలోని ఎస్‌ఎన్ వైద్య బోధనాస్పత్రి, బృందావన్, ఢిల్లీ ఆస్పత్రుల్లో చేర్పించామని మథుర సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్లోక్ కుమార్ చెప్పారు. అయితే 60 మందికిపైగా గాయపడినట్లు జాతీయ మీడియాలో వార్తలొచ్చాయి. స్వల్ప గాయాలైన ప్రయాణికులను యూపీ ప్రభుత్వ వాహనాల్లో తమతమ గమ్యస్థానాలకు చేర్చారు. ఉత్తరప్రదేశ్‌లోని బల్‌దేవ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రహదారిపై 127 నంబర్ మైలురాయి వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.

**వరుసబెట్టి ఢీ.. వెనువెంటనే చెలరేగిన మంటలు**

క్షతగాత్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పూట తొలుత ఒక బస్సును మరో వాహనం మాత్రమే ఒకదానివెనుక మరోటి ఢీకొన్నాయి. వాటిలోని ప్రయాణికులు గాయపడ్డారు. వాళ్లు ప్రమాదం షాక్ నుంచి తేరుకుని కిందకు దిగి తర్వాత అటుగా వచ్చే వాహనాలను అప్రమత్తం చేసేలోపే వెనకనుంచి మరికొన్ని వాహనాలు అతివేగంతో ఢీకొట్టాయి. "కొన్ని వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పక్కకు పోనిద్దామని చూసినా అప్పటికే గాయపడిన ఇతరవాహన ప్రయాణికులు రోడ్డుకు అడ్డంగా నిలబడటంతో మరోదారిలేక వీటినే గుద్దేశారు. ఘటనాస్థలికి నేను వెళ్లిచూసేసరికి అక్కడ దృగ్గోచరత(విజిబిలిటీ) కేవలం మీటర్ మాత్రమే. అంతకుమించి దూరంలో ఏముందో కనిపించనంతా పొగమంచు అలుముకుంది"అని ఎస్పీ శ్లోక్ కుమార్ వెల్లడించారు. ఇలా మొత్తం ఎనిమిది బస్సులు, కార్లు, వాహనాలు ఢీకొని తుక్కుతుక్కయ్యాయి. దీంతో ఇంధన ట్యాంక్‌లు బద్దలై మంటలు చెలరేగాయి. నుజ్జునుజ్జయిన వాహనాల్లో కొందరు, అగ్నికీలల కారణంగా తీవ్రంగా కాలిన గాయాలతో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు.

వరుసబెట్టి బస్సులు, కార్లు తగలబడుతున్న వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కాలిపోయిన వాహనాలు కుప్పగా రహదారిపై అడ్డుగా ఉండటంతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. విషయం తెల్సుకున్న అగ్నిమాపక సిబ్బంది, మథుర జిల్లా పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనాలను క్రేన్లతో పక్కకు తీసుకొచ్చారు. మంటల్ని ఆర్పేందుకు ప్రయత్నించారు.

**అంతటా భీతావహస్థితి..**

చిమ్మచీకటి, చలిలో వాహనాల్లో తమతమ సీట్లలో మఫ్లర్లు ధరించి, బెడ్‌షీట్లు కప్పుకుని ముసుగుతన్ని నిద్రపోతున్న పలువురు అగ్నికీలల్లో కాలి బూడిదయ్యారు. కొందరు శరీరాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయి మాంసపుముద్దలుగా మారిపోయారు. వాహనాల నుంచి ఎగసిపడుతున్న అగ్నికీలలు, దట్టమైన పొగ, బంధువుల రోదనలతో ఆ ప్రాంతమంతా భీతావహకంగా మారింది. వేగంగా వాహనాలు ఢీకొన్న శబ్దం సుదూరంలోని తమకూ వినిపించిందని సమీప గ్రామాల ప్రజలు చెప్పారు. మృతదేహాల నుంచి డీఎన్‌ఏ శాంపిళ్లను సేకరించి కుటుంబసభ్యులు, బంధువుల డీఎన్‌ఏతో పోల్చిచూశాక పార్థివదేహాలను పోలీసులు అప్పగించనున్నారు. ఇప్పటికే 17 మృతదేహాలను పోస్ట్‌మార్టమ్ కోసం తరలించారు. డీఎన్‌ఏ ప్రక్రియ కోసం రెండు వైద్య బృందాలను నియమించామని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధా వల్లభ్ చెప్పారు. కొందరు మృతుల జాడ గుర్తించారు. వాళ్ల అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మథుర జిల్లా మేజిస్ట్రేట్ చంద్ర ప్రకాశ్ సింగ్ చెప్పారు. దుర్ఘటనపై అదనపు జిల్లా మేజిస్ట్రేట్ సారథ్యంలో నలుగురు సభ్యులతో మేజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. రెండ్రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఘటనపై ఒక అనామక డ్రైవర్‌పై తొలుత ఒక కేసు నమోదుచేసి నేరదర్యాప్తు ఆరంభించారు.

**పిల్లలను బయటకు విసిరేసి..**

బలంగా ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన వాహనాలకు హఠాత్తుగా మంటలంటుకోవడంతో అందులోని ప్రయాణికులు తమ చిన్నారులను కాపాడేందుకు శతథా ప్రయత్నించారు. పార్వతి అనే 42 ఏళ్ల మహిళ తన ఇద్దరు చిన్నారులు ప్రాచీ, సన్నీలను వెంటనే బస్సు నుంచి బయటకు విసిరేశారు. కానీ బద్దలైన బస్సు కిటికీ అద్దాలు ఆమె మెడకు గుచ్చుకోవడంతో రక్తమోడుతూ లోపలికి పడిపోయారు. "పిల్లల్ని విసిరేశాక ఆమెను నేను చూడలేదు. ఆమెకు ఏమైందో ఎక్కడుందో అర్థంకావట్లేదు"అని ఆమె సమీప బంధువు గుల్జారీ ఏడుస్తూ చెప్పారు. "క్షతగాత్రులను చేర్పించిన ఆస్పత్రుల చుట్టూ ఆమె జాడ కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నా. ఆమె ఎక్కడా కన్పించట్లేదు"అని గుల్జారీ రోదిస్తూ చెప్పారు.

**దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ప్రధాని**

ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తలో రూ.2 లక్షలను ప్రధానమంత్రి అత్యవసర నిధి నుంచి కేటాయించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. "ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరం. మృతులు, గాయపడిన వారి కుటుంబాలకు అండగా ఉంటాం"అని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోదీ మృతుల కుటుంబాలకు తలో రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు తలో రూ.50,000 ఆర్థికసాయం ప్రకటించారు.

# బెంగాల్లో 58 లక్షల ఓటర్లు గల్లంతు

**న్యూఢిల్లీ**



ఓటర్ల జాబితా సవరణకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ మూడు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో కొలిక్కి వచ్చింది. వాటికి సంబంధించిన ఓటర్ జాబితా ముసాయిదాలు సిద్ధమయ్యాయి. అయితే ఆ ఐదు చోట్లా కలిపి ఏకంగా కోటి మందికి పైగా పేర్లు ఓటర్ల జాబితా నుంచి గల్లంతవడం విశేషం. ముఖ్యంగా త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్ లోనే 58 లక్షల ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగింపునకు గురయ్యాయి! వారంతా ఓటర్ నమోదు ఫారాలు నింపి తిరిగివ్వని వారేనని ఈసీ అధికారులు చెప్పారు. వారి పేర్లు ఆబ్సెంట్, షిఫ్టెడ్, మృతులు/డూప్లికేట్ ఓటర్లు (ఏఎస్డీ) జాబితాలో చోటుచేసుకున్నట్టు తెలిపారు. 'ఆ పేర్లను మేం ఓటర్ల జాబితా నుంచి తొలగించలేదు. దానిపై ఆయా నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికారులే నిర్ణయం తీసుకుంటారు' అని వివరించారు. 'నిజమైన ఓటర్ల పేర్లు తొలగింపుకు గురైతే ఆందోళన పడాల్సిన అవసరం లేదు. తమ పేరు పునరుద్ధరించాలంటూ జనవరి 15 దాకా ఫారం 16 సమర్పించవచ్చు' అని తెలిపారు. పశ్చిమ బెంగాల్ మాదిరిగానే రాజస్తాన్ లో 44 లక్షలు, గోవాలో 1.01 లక్షలు, పుదుచ్చేరిలో 1.03 లక్షలు, లక్షద్వీప్ లో 1,616 మంది పే ఓటర్ల జాబితా నుంచి ఏఎస్డీ జాబితాలోకి చేరాయి. బిహార్ లో కూడా ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిపిన ఎస్ఐఆర్ లో ఏకంగా 68 లక్షల ఓట్లు తొలగింపుకు గురవడం తెలిసిందే. 3 రాష్ట్రాలు, 2 యూటీల్లో కోటికి పైగా అక్కడ ఎస్ఐఆర్ కొలిక్కి

## 'రోజ్‌గార్' బిల్లుపై గరం గరం

**న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా 20 ఏళ్లుగా అమలవుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ప్రతిఏటా 125 పనిదినాలకు హామీ ఇస్తూ మరో చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్%–%గ్రామీణ(వీబీ%–%జీ రామ్ జీ) బిల్లు%–%2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి. చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల మండిపడ్డాయి. బిల్లును క్షుణ్ణంగా పరిశీలించాలని, అందుకోసం పార్లమెంటరీ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశాయి. చరిత్రాత్మకమైన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి మోదీ సర్కార్ కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. విపక్షాల అభ్యంతరాలను శివరాజ్‌సింగ్ చౌహాన్ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వం గాంధీజీ ఆశయాలు, ఆదర్శాలను విశ్వసించడమే కాకుండా త్రికరణ శుద్ధిగా అమలు చేస్తోందని వివరించారు.

**ఉపాధి హక్కుపై దెబ్బ: ప్రియాంక**

మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిరుపేదలకు ఏడాదికి 100 రోజులపాటు పని దొరుకుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం పేదల ఉపాధి హక్కును దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్రం 90 శాతం నిధులు ఇస్తోందని, ప్రస్తుతం దీన్ని 60 శాతానికి కుదిస్తున్నారని తప్పుపట్టారు. దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం అన్యాయమని అన్నారు.

**జాతిపితను అపహాస్యం చేస్తున్నారు: బాలు**

గాంధీజీ గ్రామాల్లో నివసించారని, పేదల సంక్షేమం కోసం పనిచేశారని డీఎంకే సభ్యుడు టి.ఆర్.బాలు చెప్పారు. పేదలకు ఉపాధి కల్పించడానికి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని నీరుగార్చవద్దని కేంద్రాన్ని కోరారు. జాతిపితను మోదీ ప్రభు త్వం అపహాస్యం చేస్తోందని విమర్శించారు. వీబీ%–%జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ విపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చారు. గాంధీజీ ఫొటోలను ప్రదర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పార్లమెంట్ ప్రాంగణంలో గాంధీ విగ్రహం ఆందోళనకు దిగారు. గాంధీజీకి జరిగిన అవమానాన్ని దేశం సహించబోదంటూ నినదించారు.

**రాముడి పేరును బద్నాం చేయొద్దు: థరూర్**

వీబీ%–%జీ రామ్ జీ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వ్యతిరేకించారు. 1971 నాటి బాలీవుడ్ పాటను ప్రస్తావించారు. 'ఈ పని చేయొద్దు, రాముడి పేరును బద్నాం చేయొద్దు' అని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. పేదలకు అండగా నిలస్తున్న పథకాన్ని బలహీనపర్చొద్దని తేల్చిచెప్పారు.

**అనుమానాలు వద్దు: కేంద్రం**

బిల్లుపై అనుమానాలు అవసరం లేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వివరణ ఇచ్చింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. 'వికసిత్ భారత్%–%2047' లక్ష్య సాధన దిశగా గ్రామీణ పేదల ఉపాధికి హామీ ఇస్తూ చట్టం తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. ఇది ఆధునిక చట్టబద్ధమైన ఏర్పాటు అని పేర్కొంది. పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం దీని ఉద్దేశమని వివరించింది.

**విప్ జారీ చేసిన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ తమ లోక్‌సభ సభ్యులకు మంగళవారం విప్ జారీ చేసింది. రాబోయే మూడు రోజులపాటు తప్పనిసరిగా సభకు హాజరు కావాలని ఆదేశించింది. వీబీ%–%జీ రామ్ జీ సహా కీలకమైన బిల్లులపై చర్చ, ఓటింగ్ జరిగే అవకాశం ఉందని పేర్కొంది. బిల్లులపై జరిగే చర్చల్లో పాల్గొనాలని, ప్రజల గొంతుకను వినిపించాలని సూచించింది.

**గాంధీజీ ఆదర్శాలకు అవమానం**

మహాత్మా గాంధీ ఆదర్శాలను ప్రభుత్వం అవ మానిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. కేంద్రం తెచ్చిన బిల్లును తప్పుపడుతూ 'ఎక్స్'లో పోస్టుచేశారు. గ్రామీణ పేదల జీవనోపాధిని దెబ్బకొట్టాలన్నదే మోదీ ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని, యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆందోళన వ్యక్తంచేశారు.

**నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలు**

వీబీ%–%జీ రామ్ జీ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ఈ మేరకు అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ అధ్యక్షులకు లేఖ రాశారు. మహాత్మాగాంధీ చిత్రపటాలు చేతబూని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషిట్ స్వీకరించలేం



**న్యూఢిల్లీ**

నేషనల్ హెరాల్డ్ వ్యవహారానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు మరో ఐదుగురికి ఊరట లభించింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. చార్జిషిట్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేట్ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై జరిపిన విచారణ ఆధారంగా చార్జిషిట్ దాఖలు చేశారని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టప్రకారం దీన్ని స్వీకరించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు న్యాయమూర్తి గుర్తుచేశారు. మనీ లాండరింగ్ వ్యవహారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శామ్ పిట్రోడాతోపాటు యంగ్ ఇండియా కంపెనీ పాత్ర ఉన్నట్లు ఈడీ ఆరోపిస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్)కు చెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను వారు అక్రమంగా కొట్టేశారని చెబుతోంది. యంగ్ ఇండియా కంపెనీలో సోనియా గాంధీకి 76 శాతం వాటా ఉంది. ఏజేఎల్‌కు ఈ కంపెనీ రూ.90 కోట్లు రుణంగా ఇచ్చింది. రుణాన్ని తిరిగి చెల్లించే పరిస్థితి లేకపోవడంతో ఏజేఎల్ ఆస్తులను కుట్రపూరితంగా లాక్కున్నారని ఈడీ వాదిస్తోంది. మరోవైపు ఢిల్లీ ప్రత్యేక కోర్టు ఉత్తర్వుపై అప్పీల్ చేస్తామని ఈడీ వెల్లడించింది.

# డేంజర్ జోన్‌లో 'రామ్ పోతినేని' కెరీర్.. హిట్ పడాల్సిందే!



టాలీవుడ్ హీరో రామ్ పోతినేని సరైన విజయం కోసం ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్ (2019) విజయం తర్వాత తనకు సరైన హిట్ దక్కలేదు. రెడ్, రొమాంటిక్, ది వారియర్, స్కంద వంటి సినిమాలు వచ్చినప్పటికీ ఏదీ కూడా ప్రేక్షకులను మెప్పించలేదు. రీసెంట్‌గా విడుదలైన ఆంధ్రా కింగ్ తాలుకా మూవీకి పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కానీ, పట్టుమని రెండు వారాలైన గట్టిగా థియేటర్స్‌లో రన్ కాలేకపోయింది. ప్రస్తుతం రామ్ 40ఏళ్లకు దగ్గర్లో ఉన్నాడు. కొద్దిరోజులుగా తన పెళ్లి వార్తలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే తన సినీ కెరీర్ కూడా పెద్దగా చెప్పుకునే విధంగా లేదు. ఇలాంటి సమయంలో ఆయన నిర్ణయం ఎటూ అనేది తేల్చుకోవడం కాస్త కష్టమే అని చెప్పాలి. స్కంద వంటి మాస్ సినిమాను కూడా జనం చూడలేదు. డబుల్ ఇస్మార్ట్ అని చెప్పినా సరే థియేటర్ వైపు ప్రేక్షకులు చూడలేదు. సరే అని ఆంధ్రా కింగ్ తాలుకా అంటూ కొత్త ప్రయత్నం చేస్తే పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కానీ, ప్రేక్షకులు లేరు. దీనికి కారణం తనకంటూ ఒక ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యాడు. ఈ మూవీ కోసం మైత్రి లాంటి పెద్ద నిర్మాణ సంస్థ భారీ పెట్టుబడి పెట్టింది. చివరకు నష్టాలను చూసింది. ఇప్పుడు రామ్ ఎలాంటి సినిమా తీస్తే జనాలు చూస్తారనే క్లారిటీ కూడా లేదు. కథ పరంగా ఎలాంటి జోనర్ టచ్ చేసినా సరే.. ఫెయిల్యూర్ వెంటాడుతూనే ఉంది. ఆంధ్రా కింగ్ తాలుకా మూవీకి మంచి టాక్ వచ్చింది. కానీ, అనుకున్నంత రేంజ్‌లో కలెక్షన్స్ లేవు. వరుస పరాజయాల కారణంగా తన సినిమాలకు థియేటర్ మార్కెట్ చాలా వరకు పడిపోయింది. 20 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఒక హీరోకు కనీసం రూ. 20 కోట్లు కలెక్షన్స్ కూడా రాకుంటే పరిస్థితి అర్థం అవుతుంది. ఇలాంటి సమయంలో ఓటీటీ మార్కెట్ సంగతి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. వార్2తో ఎన్టీఆర్, గేమ్ ఛేంజర్ చిత్రంతో రామ్ చరణ్ కూడా దారుణమైన ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. కానీ, వారికి బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో త్వరగానే బౌన్స్‌బ్యాక్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే, రామ్ పోతినేనికి బలమైన కథతో పాటు సరైన దర్శకుడు దొరికితేనే నిలిదొక్కుకునే అవకాశం



# సంక్రాంతికి ప్రభాస్ 'రాజాసాబ్'.. మూడు గంటల నిడివి హాట్ టాపిక్‌గా మారిందా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'రాజాసాబ్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమాపై మొదటి నుంచి మిశ్రమ అంచనాలే నెలకొన్నాయి. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడటం, విడుదలైన టీజర్, ట్రైలర్‌లు పెద్దగా ఇంపాక్ట్ చూపించకపోవడంతో ప్రేక్షకుల్లో, ముఖ్యంగా అభిమానుల్లో కూడా హైప్ అంతగా కనిపించడం లేదు. ఇదిలా ఉండగా, తాజాగా రాజాసాబ్ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర సమాచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ హారర్ కామెడీ చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అయితే షూటింగ్ సమయంలో తీసిన మొత్తం ఫుటేజ్‌ను కలిపితే దాదాపు నాలుగు గంటలకు పైగా వచ్చిందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. దీంతో ఎడిటింగ్ టేబుల్‌పై భారీ కత్తెర పడినట్లు తెలుస్తోంది. ఎంత ఎడిటింగ్ చేసినా సినిమా నిడివి మూడు గంటల 15 నిమిషాల కంటే తక్కువకు రావడం కష్టమయ్యిందట. చివరికి దర్శకుడు మారుతి, ప్రభాస్ కలిసి చర్చించుకుని మూడు గంటల 10 నిమిషాల నిడివి వద్ద ఫైనల్ కట్‌ను లాక్ చేసినట్లు సమాచారం. 'రాజాసాబ్' ఒక హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో పాటు ప్రభాస్%-%హీరోయిన్లపై పాటలు, కామెడీ ట్రాక్స్ ఎక్కువగా ఉంటాయని టాక్. ఇలాంటి జానర్ సినిమాకు మూడు గంటల పది నిమిషాల నిడివి ప్రేక్షకులను థియేటర్లలో కూర్చోబెట్టగలదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలంలో నాలుగు గంటలు, మూడున్నర గంటల సినిమాలు సాధారణంగా ఉండేవి. కానీ ఇప్పటి ప్రేక్షకుల అభిరుచులు పూర్తిగా మారిపోయాయి. గత కొంతకాలంగా మళ్లీ మూడు గంటలకు పైగా నిడివి ఉన్న సినిమాలు వస్తున్నప్పటికీ, అవి కంటెంట్ బలంగా ఉన్నప్పుడే ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. రాజాసాబ్ సినిమాపై ప్రస్తుతం ఫ్యాన్స్ కూడా పెద్దగా అంచనాలు పెట్టుకోవడం లేదు. అయినప్పటికీ ప్రభాస్ స్టార్ పవర్, సంక్రాంతి సీజన్ అడ్వాంటేజ్ కలిసి వస్తే సినిమా ఎలా నిలబడుతుందో చూడాలి. ముఖ్యంగా మూడు గంటల నిడివి ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించనుందా? లేక మారుతి కథనం, ప్రభాస్ కామెడీ టైమింగ్‌తో టైమ్ ఫ్లై అయిపోతుందా? అన్నది రిలీజ్ తర్వాతే తేలాల్సి ఉంది. మొత్తానికి, సంక్రాంతికి రాబోతున్న 'రాజాసాబ్' సినిమా నిడివి ఇప్పుడు కొత్త చర్చకు తెరలేపింది. ఈ మూడు గంటల ప్రయాణం ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ అవుతుందా? లేక భారంగా మారుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

# 'నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు'




అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాశ్ తుమినాడ్, రవి భట్, సంగీత లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'జిన్'. చిన్మయ్ రామ్ దర్శకత్వంలో నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. 'జిన్ అనేది ఉందుంటే ఒకసారి వచ్చి నా చేతిని టచ్ చేయాలి, నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు' అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ%-% "థియేటర్స్‌లో కరెక్ట్‌గా భయపెడితే ఆడియన్స్ హారర్ చిత్రాలను ఆదరిస్తారు" అన్నారు. "జిన్' ట్రైలర్ నచ్చింది" అన్నారు సోహెల్ మాట్లాడుతూ .. 'తెలుగు ఆడియెన్స్ అన్ని భాషల చిత్రాల్ని, అన్ని భాషల టెక్నీషియన్లను ఆదరిస్తుంటారు. 'జిన్' ట్రైలర్ నాకు చాలా నచ్చింది. స్పూకీ వరల్డ్ అనే ట్యాగ్ లైన్ బాగుంది. జిన్‌లో గుడ్ జిన్ ఉంటుంది.. బ్యాడ్ జిన్ ఉంటుంది. ట్రైలర్ చూస్తే ఇది బ్యాడ్ జిన్ గురించి చెబుతున్నట్టుగా కనిపిస్తోంది. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి. డిసెంబర్ 19న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు. దర్శకుడు చిన్మయ్ రామ్ మాట్లాడుతూ .. "మా 'జిన్' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా అందరినీ సపోర్ట్ చేసేందుకు డబ్బులు పెట్టి నిర్మించిన నిఖిల్ గారికి థాంక్స్. మా చిత్రం డిసెంబర్ 19న రిలీజ్ అవుతోంది. ఆడియెన్స్ అందరూ మా మూవీని చూడండి. మీరు పెట్టే డబ్బులకు సరిపడా ఎంటర్టైన్మెంట్ ఇస్తామ'ని అన్నారు.

# నాకు ఎవరితోనూ పెళ్లి కాలేదు'.. రూమర్స్‌పై మెహరీన్ ఫైర్..!



టాలీవుడ్ హీరోయిన్ మెహరీన్ ఫిర్జాదా గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. కృష్ణగాడి వీర ప్రేమగాథ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. వెంకీమామ, వరుణ్ తేజ్ నటించిన ఎఫ్2, ఎఫ్3 సినిమాలతో అభిమానులను మెప్పించింది. అంతేకాకుండా రాజా ది గ్రేట్ చిత్రంలో రవితేజ సరసన కనిపించింది. అయితే సినీతారలపై రూమర్స్ రావడం సహజం. డేటింగ్, పెళ్లి అంటూ ఎప్పుడో ఒకసారి రూమర్స్ వినిపిస్తూనే ఉంటాయి. గతంలో మెహరీన్‌పై కూడా అలాగే వదంతులు వచ్చాయి. మెగా హీరో సాయి ధరమ్ తేజ్‌తో మెహరీన్ ప్రేమలో ఉన్నారంటూ వార్తలొచ్చాయి. ఆ తర్వాత అదంతా ఫేక్ అని తేలిపోయింది. ?అప్పటి నుంచి మెహరీన్ సినిమాలతో బిజీ అయిపోయింది. అయితే తాజాగా మరోసారి మెహరీన్ పెళ్లి అంటూ వార్తలొచ్చాయి. సోషల్ మీడియాలో మరోసారి వైరల్‌గా మారాయి. దీంతో మెహరీన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాంటి సమాచారం లేకపోయినా ఇలాంటి వార్తలు రాయడం చూస్తుంటే వింతగా అనిపిస్తోందని ట్వీట్ చేశారు. కేవలం డబ్బుల కోసం పనికిమాలిన వార్తలతో జర్నలిజం పూర్తిగా దెబ్బతినిందని మెహరీన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ విషయంపై రెండు ఏళ్లుగా మౌనంగా ఉన్నానని.. నిరంతరం ఇలాంటి వేధింపుల కారణంగా ఈ రోజు మాట్లాడాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరో ఓ వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు రాశారని మెహరీన్ ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఎప్పుడు కలవని వ్యక్తితో పెళ్లయిందని రాయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించింది. నాకు ఇప్పటి వరకు ఎవరితోనూ పెళ్లి కాలేదు.. నన్ను నమ్మండి అంటూ పోస్ట్ చేసింది. నేను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు.. ఈ ప్రపంచం మొత్తానికి తెలిసేలా చేసుకుంటానని మెహరీన్ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ ట్వీట్‌తో మెహరీన్ పెళ్లి రూమర్స్‌కు ఇక చెక్ పడినట్లే.

# హైప్ లేని చిరు 'విశ్వంభర'.. పవర్‌ఫుల్ టీజర్‌ని ప్లాన్ చేస్తున్న మేకర్స్




మెగాస్టార్ చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భావిస్తున్న అడ్వెంచర్ ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం భారీ అంచనాల మధ్య ప్రారంభమైన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ముందుగా ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా విశ్వంభర సినిమా టీజర్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీజర్‌లో నాసిరకం విజువల్స్ ఉండడంతో అభిమానుల నుంచి పెద్దఎత్తున్న విమర్శలు వచ్చాయి. దీంతో ఈ సినిమా %ఎఖీశ%పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం 2026 సమ్మర్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకు, 'విశ్వంభర'పై సాధారణ ప్రేక్షకులు, మెగా ఫ్యాన్స్ నుంచి ఆశించిన స్థాయిలో ఆసక్తి కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాపై అంచనాలను భారీగా పెంచేందుకు మేకర్స్ త్వరలోనే పవర్‌ఫుల్ టీజర్ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమాతో స్టార్ హీరోయిన్ త్రిష చాలా ఏళ్ల తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలోకి రీ-ఎంట్రీ ఇవ్వనుంది. గతంలో తెలుగులో స్టార్ హీరోలతో అనేక హిట్ చిత్రాల్లో నటించిన త్రిష, కొంతకాలంగా పూర్తిగా తమిళ సినిమాలకే పరిమితమైంది. మెగాస్టార్‌తో ఆమె జోడీ కట్టడంపై ఫ్యాన్స్ ప్రత్యేకంగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రం విడుదలైన తర్వాతే, విశ్వంభర ప్రమోషన్స్‌ను భారీ ఎత్తున ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharaelekhadaily@gmail.com